APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



కన్నై లాల్ 137వ జయంతి
2 లో..

**రిపోర్టర్లు కావలెను**
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 31-08-2025 | సంపుటి : 16 | సంచిక : 9 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



# ఎన్నికలు పెట్టండి!



## స్థానిక సమరానికి కాంగ్రెస్ సర్కారు గ్రీన్‌సిగ్నల్

### ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలని కేబినెట్ నిర్ణయం

### ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు సిఫార్సు

- తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం
- 50శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని మంత్రివర్గం తీర్మానం
- 42శాతం బీసీ రిజర్వేషన్లపై జీవో
- సెప్టెంబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అంగీకారం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది.పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్ రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కుతెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినెట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల

మిగతా 2వ పేజీలో..



# పిండి బస్తాలకోసం రైతులను పీడిస్తున్న సర్కారు

- గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన
- ఎరవుల కొరతపై విమర్శలు
- పీసీ ఘోష్ కాదు.. పీసీసీ ఘోష్ అంటూ ఎద్దేవా
- కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపై చర్చకు సిద్ధం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త:**

శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే

మిగతా 2వ పేజీలో..



# చేతకాకపోతే దిగిపో!

- యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన
- వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన నేతలు
- సచివాలయం గేటు ఎదుట గులాబీదళం ఆకస్మిక ధర్నా
- కెటిఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త:**

రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు హరీశ్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే తెలంగాణ రాష్ట్రంలో కొరత ఏర్పడిందని

మిగతా 2వ పేజీలో..



## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల
- ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బిఆర్ఎస్ కుట్ర
- యూరియా కొరతకు కేంద్రమే కారణం

2 లో..



## మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం
- సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి

2 లో..

# శాసనసభ, మండలి మౌనంగా వాయిదా

- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంగత సభ్యులకు సంతాప తీర్మానం
- మౌనం పాటించిన తర్వాత ఉభయసభలు వాయిదా



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజులపాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి.నూతనంగా ఎన్నికై శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో

మిగతా 2వ పేజీలో..

## కాళేశ్వర్లంపై నేడు చర్చ

- బిసి రిజర్వేషన్లపై జీవో
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

2 లో..

## రెండే రోజులంటే ఎలా

- 15 రోజులైనా నిర్వహించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



## పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

- గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి
- సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు

# పేదల పక్షపాతి సురవరం



- నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడు
- అనాగరికతను రూపుమాపేందుకు సుధాకర్‌రెడ్డి అలుపెరగని పోరాటం
- సిపిఐ కార్యదర్శిగా, ఎంపిగా సురవరం అందించిన సేవలు చిరస్మరణీయం
- ఆయన ఆశయాలు కొనసాగించేలా ప్రభుత్వం తరఫున ప్రత్యేక కృషి
- సురవరం సంస్మరణ సభలో కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ - నీలగిరివార్త :**

పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకంరెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు

మిగతా 2వ పేజీలో..






# హాజరు కాకున్నా హడల్ హడలే!

- అసెంబ్లీ సమావేశాలకు దూరంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- అసెంబ్లీకి రాకున్నా, వ్యూహ రచనలో మాత్రం క్రియాశీలకం!
- అసెంబ్లీని కనీసం 15 రోజుల నిర్వహణకు బిఆర్ఎస్ డిమాండ్
- కేటీఆర్, హరీష్‌రావు సమన్వయం
- కాళేశ్వరం నివేదికపై చర్చ హాట్‌టాపిక్!

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నేడు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలపై రాష్ట్ర రాజకీయ వర్గాల దృష్టి సారించింది. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సమావేశాలకు హాజరు కావడం లేదనే సమాచారం వెలువడటంతో చర్చలు మరింత రగిలాయి. తొలి రోజునే తమ పార్టీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంపై సంతాప తీర్మానం చర్చ జరగనుండగా,దానికి దూరంగా ఉంటున్న కేసీఆర్ వైఖరి రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. కానీ కేసీఆర్ అసెంబ్లీకి రాకపోయినా, పార్టీ ఎమ్మెల్యేల వ్యూహరచనలో మాత్రం సక్రియంగా

మిగతా 2వ పేజీలో..

# మళ్లీ అసెంబ్లీకి రాను!



- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు
- తన మద్దతు దారులతో గన్ పార్క్ వద్ద కోమటిరెడ్డి మీడియా సమావేశం
- ప్రజలు వరద కష్టాల్లో ఉన్నారని అండగా ఉండాల్సిన సమయమిది!
- అనుచరులతో పాటు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు
- రాజకీయ వ్యూహం ఏంటన్నది అస్సలు అంతుచిక్కని నేపథ్యం?

**(ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త) :**

తెలంగాణ కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూటే సపరేట్. గత కొంతకాలంగా సొంతపార్టీ, ప్రభుత్వం పై అసంతృప్తి వ్యక్తంచేస్తున్న ఆయనతాజాగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను అసెంబ్లీకి రానని సెన్సేషనల్ కామెంట్ చేశారు. ఇవాళ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తన మద్దతు దారులతో గన్ పార్క్ వద్దకు చేరుకున్న రాజగోపాల్ రెడ్డి అక్కడ మీడియాతో మాట్లాడారు. రోజు అసెంబ్లీ తర్వాత మళ్లీ అసెంబ్లీకి రానని చెప్పారు. ప్రజలు వరద కష్టాల్లో ఉన్నారని వారికి

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీలో దారుణం

- ప్రసాదం కోసం సేవకుడిపై దాడి
- దుండగుల కర్రల దాడిలో మృతి

2 లో..

## ఏడుగురు మావోల లొంగుబాటు

- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఎదుట సరెండర్
- జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపు

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

- ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా
- అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం
- పరమసముద్రం సభలో చంద్రబాబునాయుడు



**కుప్పం- నీలగిరివార్త :**

రాయలసీమను రతనాల సీమగా చేసే బాధ్యత తనదని, ముందే చెప్పానని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులున్నాయి. గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది.33 లక్షల మందికి తాగు నీరు అందుబాటులో ఉంటుంది. పరిశ్రమలకు కూడా

మిగతా 2వ పేజీలో..



## పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకు?

- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్న

2 లో..

# రెండే రోజులంటే ఎలా?

- కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం
- వరదలపై చర్చిద్దామంటే బురద రాజకీయం
- అందుకే బిఎసి నుంచి వాకౌట్ చేశాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్- నీలగిరివార్త :** రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు- నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు- గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు- రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సిటీ పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు-ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు- కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# మరో ఏడుగురు మావోల లొంగుబాటు

**ములుగు-నీలగిరివార్త :** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ- సభ్యుడు తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మె సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.



# కనై లాల్ 137వ జయంతి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిహ్వాల్ రాణి పిహ్వాల్ దంపతులు ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కలిసి శనివారం కనై లాల్ 137వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్ పిహ్వాల్, రాణి పిహ్వాల్ దంపతులు మాట్లాడుతూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా బెంగాల్ వ్యాప్తంగా జరిగిన తిరుగుబాటు నేపథ్యంలో ఓ బాంబు దాడి ఘటన జరిగిందన్నారు. ఆ ఘటనలో అరబిందో ఘోష్, బరిన్ ఘోష్, ఉల్లాస్కర్ దత్తా, ఇందు భూషణ్ రాయ్, చారు చంద్ర రాయ్, సుబోధ్ చంద్ర మల్లిక్ సహ సుమారు ముప్పైమందిని మొత్తంగా జుగాంతర్ బృందాన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఆ బృందంలో నరేంద్ర నాథ విప్లవకారుడు బ్రిటీష్ గూఢచారిగా మారడంతో కనైలాల్, సత్యేంద్రనాథ బోస్ కలిసి హత్య చేసినట్లు తెలిపారు. 1887 సైనిక తిరుగుబాటుతో దేశంలో యువకులు పెద్ద సంఖ్యలో ఆంగ్లేయుల పై తిరుగుబాటు చేశారన్నారు. కార్యక్రమంలో లావణ్య, సుద్దాల ప్రభుదేవా, నంది పాట రాజ్‌కుమార్, జావేద్,నక్క శ్రీహరి, వలస చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకు?

ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్న

**హైదరాబాద్- నీలగిరివార్త :** మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారిహైకోర్టును ఆశ్రయించారు.కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది.

## కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త:** అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు.

## పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్దమన్న శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు.అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

ప్రసాదం కోసం సేవకుడిపై దాడి.. దుండగుల కర్రల దాడిలో మృతి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు.

## పేదల పక్షపాతి సురవరం

మొదటిపేజీ తరువాయి..

చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. సిపిఐ కార్యదర్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు.

## హాజరు కాకున్నా హడల్ హడలే!

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఆయన మార్గనిర్దేశంతో కేటీఆర్, హరీష్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో నిన్న కేటీఆర్, హరీష్ రావు కేసీఆర్‌తో సుదీర్ఘంగా సమావేశమై, అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్లు సమాచారం. కేసీఆర్ వారికి ప్రత్యేక దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీని కనీసం 15 రోజుల పాటు నిర్వహణకు బీఆర్ఎస్ కోరుతోంది. ఈసారి అసెంబ్లీని కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని బీఆర్ఎస్ కోరుతోంది. యూరియా కొరత, ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు, పట్టణాల్లో పారిశుద్ధ్య సమస్యలు వంటి ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్రమైన చర్చ జరగనుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ తరపున హరీష్ రావు సభలో మాట్లాడతారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేయనుందని సమాచారం.

## మళ్లీ అసెంబ్లీకి రాను!

మొదటిపేజీ తరువాయి..

అండగా ఉండా ల్సిన సమయం ఇది అన్నారు. కామారెడ్డి ప్రాంతంలో వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తన అనుచరులతో పాటు ఆ ప్రాంతంలో ప్రాంతాల్లో పర్యటించి వారికి అండగా ఉంటానన్నారు. అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ ఏర్పాటు అయిందని అమరవీరుల స్థూపం అంటే తమకు గుడితో సమానం అన్నారు. అమరవీరుల స్తూపం వద్దకు రావడానికి ప్రత్యేక కారణం అంటూ ఏమీ లేదన్నారు.

## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

మొదటిపేజీ తరువాయి..

నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్-నీలగిరివార్త:** రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం
- సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త:** జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యంగురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు.బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటునంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని,నాయకుడిని నమ్ముకుంటే. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసంఉన్నారు.గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తుచేశారు.ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే..దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# చేతకాకపోతే దిగిపో!

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు- వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని.. రైతుల కోసం వచ్చినట్లు- పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు- వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా - కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం - రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# పిండి బస్తాల కోసం రైతులను పీడిస్తున్న సర్కారు

మొదటిపేజీ తరువాయి..

అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు .

# శాసనసభ, మండలి మౌనంగా వాయిదా

మొదటిపేజీ తరువాయి..

సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు.

# ఎన్నికలు పెట్టండి!

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, అమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం 31.08.2025



## శాంతి నగర్ లో ఘనంగా వినాయక పూజలు

**తాండూరు :**

పట్టణంలోని శాంతినగర్ లో వినాయక ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. పెద్దేముల్ మాజీ జడ్పి టిసి ఉప్పరి స్వరూప మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటం ఆటపాటలతో అలరిస్తున్నారు. అలాగే కొడంగల్ రోడ్డులోని శ్రీరామ్ నగర్ లోను ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మహిళలు ఆటపాటలతో ఉత్సహంగా పూజలు చేస్తున్నారు. భక్తులకు అన్నదానం చేస్తున్నారు.





## రోడ్లు అభివృద్ధి చేయాలని సిఎం ను కలిసిన ఎమ్మెల్యేలు

**తాండూరు, ఆగస్టు 30 :**

తాండూరు, పరిగి రోడ్లు అభివృద్ధి చేయాలని సిఎం ను తాండూరు, పరిగి, షాద్నగర్ ఎమ్మెల్యేలు కలిశారు. శనివారం అసెంబ్లీ అనంతరం తాండూర్,పరిగి, షాద్ నగర్ నియోజకవర్గలకు సంబందించిన రహదారులు, పలు అభివృద్ధి పనుల గూర్చి ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి ,వీర్లపల్లి శంకర్, మనోహర్ రెడ్డిలు కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించడంతో ఎమ్మెల్యేలు సిఎంకు ధన్యవాదములు తేలిపారు.



## తడిపొడి చెత్త వేరువేరుగా అందించాలి మండల ప్రత్యేక అధికారి మూర్తి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని, తడి పొడి చెత్త వేరువేరుగా పంచాయతీ సిబ్బందికి అందజేయాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మూర్తి ప్రజలకు సూచించారు. చీడికాడ మండలంలోని జి కొత్తపల్లిలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను శనివారం ఆయన పరిశీలించారు. డ్రైనేజీలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయరాదని, ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. క్లాప్ మిత్రలకు వేతనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమ సుందర రావు, డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర రావు, తహసిల్దార్ కిషోర్ లింకన్, వ్యవసాయ అధికారిని కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి గోపి, సిబ్బంది క్లాప్ మిత్రాలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ బై పోల్!కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్?ఎవరీ నవీన్ యాదవ్?

**జూబ్లీహిల్స్ నుంచి రెండుసార్లు పోటీ చేసి ఓటమిచెందిన నవీన్ యాదవ్**

**నవీన్ యాదవ్ కే కాంగ్రెస్ టికెట్ దక్కవచ్చనే సూచనలు**

**నవీన్ యాదవ్ కే టికెట్ అని కాంగ్రెస్ వర్గాల్లో బలంగావిన్పిస్తున్ననేపథ్యం**

**బీఆర్ఎస్ పార్టీ ముందున్న లక్ష్యం. సిట్టింగ్ స్థానాన్నికాపాడుకోవటం!**

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త**

తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దగ్గరపడుతున్న క్రమంలో రోజురోజుకూ సమీకరణాలు మారుతున్నాయి. అయితే ఈ బై పోల్ లో ఎవరిని నిలబెట్టాలి అన్న అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేత మాగంటి గోపినాథ్ జూన్ 8న మరణించిన విషయం తెలిసిందే! ఆయన ఆకస్మిక మరణంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఖాళీ స్థానంలో ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది చివరిలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈ సమయంలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను ప్రకటిస్తుందని స్పష్టం అవుతోంది.

**బీఆర్ఎస్ పార్టీ ముందున్న లక్ష్యం.**

**సిట్టింగ్ స్థానాన్నికాపాడుకోవటం!**

అయితే ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యం జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడమే. అయితే అధికార కాంగ్రెస్ మాత్రం ఈ సారి ఆ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని పలు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పలువురు ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేసారు. అయితే ఈ రేసులో ప్రధానంగా మాజీ ఎంపీ మహ్మద్ అజారుద్దీన్, పీజేఆర్ కూతురు విజయారెడ్డి, నాంపల్లిలో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఫిరోజ్ ఖాన్ అలాగే గతంలో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసి ఓడిన నవీన్ యాదవ్ ల పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి.

మరోవైపు ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన అజహరుద్దీన్ ఉపఎన్నిక బరిలో నిలవాలని భావించారు. ఈ క్రమంలోనే టికెట్ తనకే వస్తుందని కూడా ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో వేర్వేరుగా సమావేశమయ్యారు.

ఈ క్రమంలోనే అధిష్టానంతో పరిచయాలు ఉన్న అజహరుద్దీన్‌కే కాంగ్రెస్ టికెట్ దక్కే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం బలపడింది.

**నవీన్ యాదవ్ కే టికెట్ అని కాంగ్రెస్**



**వర్గాల్లో బలంగావిన్పిస్తున్ననేపథ్యం**

ఐతే తాజాగా ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం అలాగే మైనారిటీ నాయకుడు, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేర్లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులకు తెలంగాణ కేబినెట్ ఆమోదించింది. ఈ మేరకు ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపింది. గతంలో కోదండరాం, అమీర్ అలీ ఖాన్ లు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టారు. ఐతే వారి నామినేషన్ల ప్రక్రియను తప్పుబట్టిన సుప్రీంకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఇక జూబ్లీహిల్స్ టికెట్ తనకే వస్తుందని అజారుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. అంతేకాక ఇటీవల డిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. అయితే తాజాగా ఆయనకు ఎమ్మెల్సీ రావడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ టికెట్ రేసు నుంచి ఆయన తప్పుకున్నట్టుగా భావించ వచ్చు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఉన్న సమీకరణాల దృష్ట్యా నవీన్ యాదవ్ కే కాంగ్రెస్ టికెట్ దక్కవచ్చనే సూచనలు కనిపిస్తున్నాయి. మరోవైపు జూబ్లీహిల్స్ టికెట్ స్థానికులకే ఇస్తామని, ఈ విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని కాంగ్రెస్ సీనియర్ నేత, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల ప్రకటన చేశారు. దీంతో నవీన్ యాదవ్ కే టికెట్ అని కాంగ్రెస్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఎప్పటినుంచో స్థానిక సమస్యలపై పోరాటం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ నుంచి రెండు సార్లు పోటీ చేసి ఓటమి చెందారు. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ కోసం పనిచేశారు

## ఎరువుల విక్రయాలు రికార్డులు నమోదు చేయాలి

### - మండల ప్రత్యేక అధికారి మూర్తి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ఎరువుల విక్రయాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారి మూర్తి విక్రయదారులకు సూచించారు. శనివారం విజిలెన్స్ బృందం మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను అకస్మితంగా పరిశీలించారు. స్టాకు నిల్వలు, విక్రయాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. విక్రయిదారులకు నిర్వాహకులకు పలు సూచనలు అందించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ కిషోర్ లింకన్, ఎంపీడీవో వి హేమ సుందర రావు, వ్యవసాయ అధికారిని కృష్ణవేణి పాల్గొన్నారు.



## బైలపూడి గ్రామంలో భారీ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ద్విచక్ర వాహనాలు ,కారులు ఆటోలు సీజ్,

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా, అనకాపల్లి సబ్ డివిజన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు గంజాయి రవాణా మరియు అక్రమ కార్యకలాపాలను అరికట్టే క్రమంలో, అనకాపల్లి సబ్-డివిజన్ డిఎస్పీ ఎమ్.శ్రావణి ఆధ్వర్యంలో, కె.కోటపాడు సీఐ పైడపునాయుడు, చీడికాడ ఎస్సై బి.సతీష్ సారథ్యంలో, 15 మంది ఎస్సైలు,100 మంది సిబ్బందితో కలిసి శనివారం ఉదయం 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైలపూడి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్ లో రికార్డులు లేని 13 మోటార్ సైకిళ్లు, 1 ఆటో, 2 కార్లు స్వాధీనం చేసుకున్నారు.బైలపూడి గ్రామంలో గంజాయి కేసుల్లో ఇప్పటివరకు 38 మంది సస్పెక్ట్ షీట్ హోల్డర్లు, మొత్తం 92 మంది నిందితులు ఉన్నారు.వారిపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి వారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు.ఇప్పటివరకు ఈ గ్రామానికి చెందిన 11 మంది వ్యక్తులకు గత ఏడాది కాలంలో గంజాయి కేసుల్లో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1,00,000/- జరిమానా విధించబడింది. అదనంగా, ఇద్దరు పై ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టబడింది.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రావణి సస్పెక్ట్ షీట్ హోల్డర్లతో పాటు గ్రామస్తులకు స్పష్టంగా హెచ్చరిక జారీ చేశారు:చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,గంజాయి రవాణా లేదా విక్రయానికి పాల్పడిన వారిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధిస్తామని తెలిపారు.



## మన్యంలో ఓకే నెంబర్ తో రెండు జీపులు అమ్మకాలు !!!!

**జీపుల సాసి నెంబర్లు మార్చడంలో కొమ్మోజీ సత్తిబాబు దిట్ట !!???**

**జీపులు జిమ్మికులు చేసి అమాయక గిరిజనులకు అమ్మడం మొదటిరకం !???**

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

ఎలాంటి జీపులైన జిమ్మిక్కులు చేసి సాసి మెంబర్లు మార్చేసి అమాయక గిరిజనులకు లోన లోటరం పైన పటారం అనే చందంగా తయారు చేసి ఇట్టే బురిడి కొట్టి అమ్మయ్యటంలో కొమ్మోజీ సత్తిబాబు భలే దిట్ట అంటే నమసక్యంగలేదా...? అంటే ఉందనే చెప్పాలి ఎందుకంటే అదొక వ్యాపార హబీగా మార్చు కొన్నాడు.తక్కువ ధరలకు కొనుగోలు చేసి జిమ్మికులు చేసిఎక్కువ లాభాలకు అమ్మకాలు చేస్తుంటాడు. అదికూడా తన ఇంటి దగ్గరే ఎవరికి అనుమానం రాకుండా సాసి మెంబర్లు కొట్టి అమ్మేస్తుంటాడు. ఇదివరకు మారుమూల ప్రాంతాల్లో అమ్మినటువంటి రెండు జీపుల్లో ఒకే నెంబర్ కలిగిన జీపులు మన్యంలో తిరుగుతుండడంతో దీన్ని చూసిన వారందరూ కంగుతిన్న పరిస్థితి నెలకొంది. ఒక జీపు నెంబరు రెండు జీపులకు పెట్టి తిప్పితే ఎవరేం చేస్తారులే అనుకున్నారో ఏమో కానీ మారుమూల ప్రాంతాలకు అమ్మినందుకు ఈ తంతు బయట పడింది. ఇప్పటివరకు ఇతని వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు మాదిరిగా కోన సాగింది . కాని పాపం పండి బయట పడింది. ఇలా ఎన్ని చీకటి వ్యాపారాలు చేశాడో ఎవరికి ఎరుక. పోలీసులు, రవాణా శాఖ అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళన చేస్తామని వాహనాలు కొనుగోలు చేసిన వాహనదారులు హెచ్చరిస్తున్నారు.



## మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల

**న్యూఢిల్లీ,ఆగస్ట్30నీలగిరి వార్త ప్రతినిధి**

దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు- ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు- రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు- ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు- మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు- కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు- రూ.131 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

నీలగిరివార్త
సంపాదకీయం

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుదప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.

రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు– పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విద్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# జస్టిస్ట సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

## ఆయన గెలుపు అవసరముందని వెల్లడి ఐదు వామపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ,ఆగస్ట్30నీలగిరి వార్త

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు– వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు– జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు– తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ–లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ధ గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు– వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# మాతరుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

## మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి

## శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,ఆగస్ట్30నీలగిరి వార్త

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి–ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు–. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజస్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చి అంటున్నారు.

# జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

## -ఆయన గెలుపు అవసరముందని వెల్లడి-ఐదు వామపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ,ఆగస్ట్30నీలగిరి వార్త

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు– వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు– జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు– తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ–లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ధ గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు– వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# మాతరుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

## -మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి-శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,ఆగస్ట్30నీలగిరి వార్త

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి–ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు–. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజస్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను




మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు.

# అంకిత భావంతో, మానవత్వ కోనంలో అధికారులు చెయ్యాలి

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శనివారం ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్ లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు.

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు వేగవంతం కాకపోవడం గల కారణాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారుల సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి తదనుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ

## - పదవి విరమణ జరగడం ప్రతి ఉద్యోగికి సహజం

## - వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని

నీలగిరి వార్త ఆగస్టు 30 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సురేష్ గుప్తని వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఘనంగా సన్మానించారు.ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని అన్నారు.సురేష్ గుప్తా విధులు అంకితభావంతో నిర్వహించారని, ఉపాధ్యాయులందరూ సురేష్ గుప్తని ఆదర్శంగా తీసుకోవాలి నడవాలి. అతడి పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల విద్యాధికారి ఎస్ జయరాములు,వనపర్తి మండల విద్యాధికారి మద్దిలేటి,గుమ్మడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు,పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య పిఆర్టియుటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్,రాష్ట్ర కార్యదర్శి దయానంద్, పెబ్బేరు మండల అధ్యక్షులు చిన్న రాములు,పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు రవికుమార్, ఉపాధ్యాయులు పాషా,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్పీ . కె. నారాయణ రెడ్డి ఈ రోజు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో "వన మహోత్సవం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం చాలా ముఖ్యం అని తెలిపినారు. "చెట్లు మన జీవితానికి ఊపిరి వంటివి. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యవసరం. పోలీస్ శాఖ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయం" అని అన్నారు. జిల్లా ఎస్పీ .కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ లో కూడా భాగం అవ్వడం చాలా సంతోషం గా ఉంది. "పోలీస్ సిబ్బంది కేవలం లా అండ్ ఆర్డర్ చూసుకోవడమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం గర్వకారణం. ప్రతి పోలీస్ స్టేషన్‌లో, పోలీస్ క్వార్టర్స్ లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని" తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , జిల్లా అదనపు ఎస్పీ (డిటిసి ప్రిన్సిపాల్) పివి మురళీధర్ , డిటిసి డిఎస్పి శ్రీనివాసులు , ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది అంతా కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వనస్థలిపురం కమలానగర్లో జరీ టేల్స్ షోరూం ఘనంగా ప్రారంభం

హయత్ నగర్ నీలగిరి వార్త (ఆగస్టు 30 ):

హయత్ నగర్ డివిజన్ పరిధి కమలా నగర్ లోని లక్ష్మీ నరసింహ నిలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన జరీ టేల్స్ షో రూమ్ ను నిర్వాహకురాలు ఇ.స్వాతి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి టీవీ యాంకర్, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ సుమన శ్రీ, శ్రీ వాసవి పారాయణ ప్రచార సమితి ఫౌండర్, చైర్మన్ జూలూరి స్వరూపారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు స్వాతి మాట్లాడుతూ.. తమ షోరూం కమలా నగర్ లో ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు.

తమ వద్ద పట్టు, డిజైనర్, క్యాజువల్ సారీస్, వివాహాది శుభకార్యాలకు పట్టుచీరలు లభిస్తాయని తెలిపారు. కస్టమర్ల అభిరుచి మేరకు వస్త్రాలు డిజైన్ చేయిస్తామన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా పలు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకురాలు స్వాతి తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా 5 వేల రూపాయల కొనుగోలుపై రెడీమేడ్ బ్లౌజ్, 10 వేల రూపాయల కొనుగోలుపై కోటా సారీ మరియు రెడీమేడ్ బ్లౌజ్, 15 వేల రూపాయల కొనుగోలుపై రెండు కోటా శారీలు ఉచితంగా ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ఇంకా పలు ఆఫర్లు ఉన్నాయన్నారు. అందులో భాగంగా ఒక సంవత్సరానికి గాను ప్లాటినం, డైమండ్, గోల్డ్, సిల్వర్ స్కీములు అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమలానగర్ మహిళా మండలి సభ్యులు, స్థానిక మహిళలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ది డెక్కన్ బజార్ ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన: ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఆగస్టు 30 ):

నాగోల్ డివిజన్ పరిధిలోని సమతపురి కాలనీ లోని నావా కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ధి డెక్కన్ బజార్ ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కొత్త పేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ తో కలిసి ఘనంగా ప్రారంబించారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం యువత అన్ని వస్తువులు ఒకేచోట లభ్యమయ్యే దగ్గర షాపింగ్ చేయడానికి ఇష్టపడుతున్నారని అన్నారు.ఈ ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ వల్ల సమయం వృథా కాకుండా వారికి కావాల్సిన వస్తువులు ఒకేచోట లభ్యం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,నిర్వాహకులు ఆనంతుల అక్షిత రెడ్డి,ఆనంతుల దీపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

వనస్థలిపురం నీలగిరి వార్త (ఆగస్టు 30):

అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న అని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి లు అన్నారు శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపురం గురుద్వార్ రోడ్ లోని జె ఎస్ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ జయంతిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్ రెడ్డి లు అడిషనల్ డీసీపీ తేజావత్ రాందాస్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏటా వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ చింతల రవి గుప్తా వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ రాజ్ కిరణ్ వేములయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# తాండూరు హిందూ ఉత్సవ సమితికి రూ. 4లక్షల 1116 ఎమ్మెల్యే విరాళం

తాండూరు, ఆగస్టు 30 :

తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రూ. 4లక్షల 1116 ఎమ్మెల్యే విరాళం అందజేశారు. శనివారం ఎమ్మెల్యే సోదరుడు అర్బీఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, కోశాధికారి రొంపల్లి సంతోష్ కుమార్ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామకృష్ణ , రమేష్, నరేష్, కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## - మైక్రో ఆర్టిస్ట్ మధును అభినందించిన హిందూ ఉత్సవ సమితి

తాండూరు, ఆగస్టు 30 :

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు అన్నారు. శనివారం మట్టి కుండలతో గణపతి తయారు చేసిన మధును అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ రకరకాల రసాయనాలతో విగ్రహాలను తయారుచేస్తూ పర్యావరణానికి ఎంతో హాని కలిగించే నేటి సమాజంలో సుమారు ఏడు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా తన వంతుగా గడ్డితో, గోనే సంచులతో, ఈ సంవత్సరం కుమ్మరి వృత్తిదారులకు మద్దతుగా నిలిచేందుకు మట్టికుండలతో వినాయకుడి తయారు చేయడం తాండూరుకే తలమాలికమంటూ అన్నారు. రానున్న రోజులలో మధుకు హిందూ ఉత్సవ సమితి తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రొంపల్లి సంతోష్, పర్యాద రామకృష్ణ, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెంచువాడ పాఠశాలకు డిప్యూటేషన్ పై ఇద్దరు టీచర్లు రాక

## - పాఠశాలకు టీచర్ల కొరతపై స్పందించిన ఎమ్మెల్యే

## - పాఠశాలకు కావలసిన అదనపు గదులు త్వరలోనే పరిష్కరిస్తాం

## - ఎమ్మెల్యే కు ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎంఈఓ జయరాములు

నీలగిరి వార్త ఆగస్టు 30 వనపర్తి జిల్లా ప్రతినిధి.పెద్ది గారి రంజిత్ కుమార్

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో చెంచువాడలో ప్రాథమిక పాఠశాలలో గతంలో 40 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నారు.ప్రస్తుతం 93 మంది విద్యార్థులు ఉండడంతో టీచర్లు కావాలని పాఠశాల ఉపాధ్యాయుడు చిన్న రాములు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా తక్షణమే ఎంఈఓ జయరామ్ తో మాట్లాడి డిప్యూటేషన్ పై శనివారం ఇద్దరు టీచర్లను నియమించారు. పాఠశాలకు కావలసిన అదనపు గదులు త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.శనివారం కాంగ్రెస్ నాయకులు పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ చెంచువాడ పాఠశాల గురించి చెప్పిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కి,ఎంఈఓ జయరాములు కి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాం, స్కూల్ టీచర్ చిన్న రాములు,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,డైరెక్టర్ రాములు,శివ సాయి, పట్టణ ఉపాధ్యక్షుడు రజాక్ నరసింహ,రణధీర్ రెడ్డి,నాల్గోవ వార్డ్ యువ నాయకుడు శివకుమార్, కటికల వినోదు,మిర్చి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన భీమ్ భరత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి (సిఎంఆర్ఎఫ్) సహాయ నిధి నుండి వచ్చిన కొన్ని చెక్కులను లబ్ధి దారులకి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ లబ్ధిదారులకు అందజేశారు.....ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు . వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య , మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు బిక్షపతి , విఠల్ యాదవ్ , అజీజ్ నగర్ గ్రామ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , నరేందర్ , మాజీ ఎంపీటీసీ గణేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్ , దామర్ల పల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, కొమరబండ గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్ర బోస్, మాధవ రెడ్డి , పాల్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....

# నేర ప్రవృత్తి ని కొనసాగిస్తే పిడి యాక్ట్ ను ప్రయోగిస్తాము

- బైండోవర్ నిబంధనలకు కట్టుబడి ఉండాలి.
- సమస్యలు సృష్టించిన, ప్రోత్సహించిన, సహకరించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.
- అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి వినియోగం, రవాణాకు సంబంధించి సమాచారాన్ని పోలీసు వారికి అందించాలి.

.. నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసులో ఉన్న నిందితులకు చట్టపరిధిలో నడుచుకోవాలని అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్. సూర్యాపేట సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్ ల నందు నమోదు కాబడిన పాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసుల్లో ఉన్న నిందితులకు శనివారం నాడు సూర్యాపేట పట్టణంలో రవి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు సూర్యాపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ చట్టాల గురించి, వ్యక్తిగత ప్రవర్తనల గురించి, ప్రవర్తనలో మార్పుల గురించి, చట్ట పరిధిలో నడుచుకోవడం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. అలవాటుగా సమస్యలు సృష్టించే వారిని, నేరాలకు పాల్పడే వారిని, గంజాయి రవాణా వినియోగం చేసే వారిని హెచ్చరించారు. అలవాటుగా అదే రకమైన నేరానికి పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను ముందస్తుగా కౌన్సెలింగ్ నిర్వహిస్తాము, బైండోవర్ చేయడం జరుగుతున్నది, బైండోవర్ అనేది మళ్లీ నేరానికి పాల్పడను అని ఇచ్చే హామీ, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటివారిని పూచి నగదును జమ చేయిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో పట్టణాల్లో శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని ఎవరైనా వ్యక్తులు ఇతరులను ఇబ్బందులకు గురి చేయడం సమస్యలు సృష్టించడం సమస్యలు సృష్టించే వారిని ప్రోత్సహించడం సహకరించడం లాంటివి చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లో నందు ఒకసారి నేర



ప్రవర్తన కలిగిన వ్యక్తిగా నమోదు చేయబడితే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తు చేశారు. గంజాయి మత్తులో భవిష్యత్తును కోల్పోతున్న యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గుర్తు చేశారు. గంజాయి మాదకద్రవ్యాల వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని యువత ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని ఎస్పి కోరారు. సంప్రదాయమైన ఉత్సవాలను ప్రజలందరూ మతాలకతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని ఎక్కడ కూడా ఇతరులను ఇబ్బందులకు గురి చేయకుండా సంతోషకరంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. చట్టాలపై ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు చాలా తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వీటి అనర్థాల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ రికార్డ్స్ నందు నమోదైన పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. నందు సూర్యాపేట డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్లో నందు పాత నేరస్తులుగా ఉన్న గంజాయి రవాణా వినియోగం కేసులో ఉన్న సుమారు 200 మంది హాజరయ్యారు. సమావేశం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ లు వెంకటయ్య, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డివిజన్ పరిధి ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు గండూరి షాపింగ్ మాల్ ను ఆదరించాలి

గండూరి షాపింగ్ మాల్ లో పట్టు చీరల విభాగాన్ని ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేటలో గత రెండు దశాబ్దాల నుంచి ప్రజాసేవలో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు ఉత్సవాలు నిర్వహిస్తున్న గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఎంజి రోడ్డు రిలయన్స్ ట్రెండ్స్ పక్కన ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్ ని పట్టణ ప్రజలు ఆదరించాలని మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం నాడు సూర్యాపేట ఎంజీ రోడ్డు లోని రిలయన్స్ ట్రెండ్స్ పక్కనగల గండూరి షాపింగ్ మాల్ లో పట్టు చీరల విభాగాన్ని బడుగుల లింగయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను షాపింగ్ మాల్ యజమాని పట్టణం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి క్రపాకర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో గత 20 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారంగంలో అనుభవం కలిగిన గండూరి కృపాకర్ నూతనంగా గండూరి షాపింగ్ మాల్ ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గండూరి పావని కృపాకర్ దంపతులు సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ నందు 45వ వార్డులో కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ వారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడానికి సహాయం చేస్తున్నారని అన్నారు. గండూరి కృపాకర్ అత్యాధునిక షాపింగ్ మాల్ ని నేటి యువతకు మహిళలకు పిల్లలకు అందరికీ నచ్చే విధంగా లేటెస్ట్ మోడల్స్ తో షాపింగ్ మాల్ ఓపెన్ చేశారని, మన స్థానిక వ్యాపారులను ఆదరించి వారికి మనం అండగా నిలబడాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారు రాజా, షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు





# ఉపాధి హామీ జాబ్ కార్డు ఇచ్చి పనులు కల్పించి వలసలు నివారించాలి: కంబాలపల్లి ఆనంద్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి :**

కొండ మల్లేపల్లి మండలంలోని కొలుముంతలపాడు గ్రామపంచాయతీ బాపూజీ నగర్ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనం పై శుక్రవారం రాత్రి సమస్యలపై బాపూజీ నగర్ సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో అనేకమైన సమస్యలు ప్రజాసంఘాల నాయకులకు దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ఈ గ్రామంలో వడ్డెర కులం చెందినవారు వృత్తి పక్కనే గుట్టపై రాళ్లు కొట్టుకొని జీవనం సాగించేవారు. దాదాపు 300 కుటుంబాలు ఇదే వృత్తిగా కొనసాగించారు పది సంవత్సరాల నుండి క్రషర్ స్టోన్ మిల్లులు వచ్చిన తర్వాత వృత్తి లేకుండా పోయిందని వారు తెలిపారు. బండలను రాళ్లు ముక్కలుగా చేయటం కొరకు పెద్దపెద్ద మిషిన్లు కట్ చేయడం వల్ల సిమెంటు రాళ్లు కూడా ఏ సైదైనా మిషిని కటింగ్ చేస్తుందని దానివల్ల మా వృత్తి మాకు అందుబాటు లేకుండా పోయిందని వారు ఆవేదనతో తెలిపారు. ఇప్పుడు దూర ప్రాంతాలలో గుర్రంపోడు, చందూరు, మహబూబ్ నగర్ ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు బతాయి తోటల పనికి వెళ్లడం జరుగుతుంది. కూలి మాత్రం 600 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ దాదాపు 27 సంవత్సరాలు నుండి వలస కూలీలుగా వడ్డెర పనికి వచ్చిన వారు ఇక్కడే ఆ వృతి చేసుకుంటున్న వడ్డెర్లకు అక్కడే చుట్టుపక్కల క్రషర్ మిషన్లు రావడం వలన వారి జీవనోపాధి కూడా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ఉపాధి హామీ పనులు కలిపించడంలో శ్రద్ధ చూపలేదని వారు దరఖాస్తు పెట్టుకున్న జాబ్ కార్డు ఇవ్వని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉపాధి హామీ జాబ్ కార్డు కల్పించి 300 కుటుంబాలకు పనులు చేపట్టి దూర ప్రాంతాలకు వెళ్లకుండా వలసలను నివారించాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య గ్రామ కూలీలు యాదమ్మ, సుగుణమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా

మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన గణేశుడు విగ్రహ వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల మతాలకతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలతోపాటు నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణను ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మార్గదర్శి యూత్ గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్, గోపగాని గిరి, కె,సూరయ్య, నేరెళ్ల నరేష్ మిథున్, ఎతిన్, రామినేని శ్రీనివాస్, కారింగుల వేణు, రాజేష్,పోలగాని ఉపేందర్, గుణగంటి మధు తదితరులు పాల్గొన్నారు.





# దేవరకొండలో వీధి కుక్కల దత్తత పైలెట్ ప్రాజెక్టు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో 625 వీధి కుక్కలను గుర్తించి వాటికి వ్యాక్సినేషన్ వేయించి దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేపట్టారు. శనివారం దేవరకొండ పట్టణంలోని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన కుక్కల దత్తత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా 16 వార్డులో ఏర్పాటుచేసిన వీధి కుక్కల దత్తత కార్యక్రమంలో భాగంగా వీధి కుక్కలను గుర్తించి వ్యాక్సిన్ వేయడంతో పాటు దత్తత అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుక్కలు మూగజీవాలు మన తినే పదార్థాలను రోడ్డుపై వేయడం వల్ల అవి తిని సమూహంగా తయారవుతాయని తెలిపారు. మూగజీవాల పట్ల అందరికీ ప్రేమ ఉంటుందని పౌరులుగా మన బాధ్యతను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి కమిషనర్ వై సుదర్శన్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, మునిసిపల్ ఏఈ రాజు, మేనేజర్ రాకేష్ ,వెటర్నరీ డాక్టర్స్ మున్సిపల్ అధికారులు సిబ్బంది ఆర్పీలు వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



# రవీంద్ర భారతి హైస్కూల్లో గణేష్ నిమర్జనం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని రవీంద్ర భారతి హైస్కూల్లో వినాయక నిమర్జనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ లెంకల లక్ష్మి విఘ్నేశ్వరునికి మంగళహారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి భక్తి భావం, ఆధ్యాత్మిక చింతన , ఐక్యత సమానత్వాన్ని తెలియజేయడం కోసం గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో నాలుగు రోజులు పాటు పాఠశాలలో విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన విఘ్నేశ్వరుని జై జై గణేశా బాయ్ బాయ్ గణేష్ అంటూ చిన్నారులు నృత్యాలు ఆటపాటలతో పురవీధుల గుండా సంబరాలను నిర్వహించి భీమనపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కుందూరు వెంకట్ రెడ్డి, రామకృష్ణ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం

**దేవరకొండ నీలగిరి వార్త**

వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు ఆకలి తీర్చడం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ముందు శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఈడెం రాములు కుమారుని కుమార్తె చిరంజీవి క్రీతీక జన్మదిన పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇన్ పేషెంట్స్ ఔట్ పేషెంట్స్ అటెండర్స్ కు మీల్స్ ఆన్ వీల్స్ అల్పాహారం కిచిడి పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా 200 మందికి అల్పాహారాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుట్టినరోజులను పేద ప్రజల మధ్యన జరుపుకోవడం తద్వారా వారికి సహాయ అందించడం ఆనందం గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఈడం రాములు, లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సెక్రెటరీ లకుమారపు మల్లయ్య జెడ్ సి వనం శ్రీనివాసులు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ సెక్రటరీ మాకం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. 200 మంది ఇన్ పేషెంట్స్ ఔట్ పేషెంట్స్ కు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆర్థిక సహాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ వీధికి చెందిన నిమ్మల ముత్తయ్య ఇటీవల మృతి చెందారు. పేదరాలు అయిన ముత్తమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ డిసి పగిడిమర్రి రఘురాములు, మాజీ ఎంపీటీసీ సంపూర్ణ నిమ్మల ముత్తమ్మకు శనివారం ఇంటికి వెళ్లి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ కుటుంబ పెద్ద చనిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న పేద కుటుంబాన్ని మా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర డిసి పగిడిమర్రి రఘురాములు సంపూర్ణ లు ఆర్థిక సహాయం అందించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మానవీయ కోణంలో వృద్ధ మహిళను ఆదుకున్నందుకు రఘురాములు సంపూర్ణ లను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, డిసి లు చేపూరి భీష్మచారి, చేరుపల్లి యల్లయ్య, మాజీ వార్డ్ కౌన్సిలర్లు పొన్నబోయిన భూదేవి సైదులు, గాజుల మురళి, గుండాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమైన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**నీలగిరివార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 29**

వేములపల్లి మండలం లో గల వివిధ జాతీయ/ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు/కార్యదర్శులు చే రానున్న స్థానిక-సంస్థల ఎన్నికల దృష్ట్యా శనివారం మద్యాహ్నం 2-30 గంటలకు మండల పరిషత్ కార్యాలయము వేములపల్లి నందు రాష్ట ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు ఓటర్ లిస్టులు పోలింగ్ స్టేషన్లు పై సహాయ ఎన్నికల అధికారి %ఱ% ఎంపీడీఓ జితేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశమునకు సబ్-కలెక్టర్ మిర్యాలగూడ డివిజన్ హాజరైనారు. ఇట్టి సమావేశమునకు వివిధ జాతీయ/ప్రాంతీయ రాజకీయ పార్టీల మండల పార్టీ అధ్యక్షులు/కార్యదర్శులు హాజరై మండలం లో స్థానిక-సంస్థల ఎన్నికలు సజావుగా జరుగుటకు సలహాలు, సూచనలు చేసినారు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో ఒకే కాంప్లెక్స్ పరిధిలో ఉండేలా, వార్డుల వారిగా ఓటర్ల బై-ఫర్కేషణ్ లో సమతుల్యత ఉండేలా చూడాలని, ఒకే కుటుంభం ఓట్లు ఒకే వార్డు పరిదిలో ఉండేలా చూడాలని కోరటం జరిగింది. ఇందుకు . సబ్-కలెక్టర్ మిర్యాలగూడ డివిజన్ సహాయ ఎన్నికల అధికారిఎంపీడీఓ జితేందర్ రెడ్డిఎన్నికల నియమావళి ప్రకారము నిబందనల మేరకు చర్యలు గైకోనబడునని తెలియచేసినారు.



# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అధికారులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆదివారం కలెక్టరేట్ గణేశు డి నిమజ్జనం చేయుచున్న సందర్భంగా గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాదాలను ఉద్యోగులకు వడ్డించారు.



## వట్టిమల్ల గొల్లపల్లి అంగన్వాడి కేంద్రం ఎంపిపిఎస్ గొల్లపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గొల్లపల్లి అంగన్వాడి కేంద్రం ఎంపిపిఎస్ గొల్లపల్లి పాఠశాలను జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీ రాజం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో అందించే ఆరోగ్యలక్ష్మి లో భాగంగా గర్భిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. మరియు సరుకులను ఫుడ్ నిల్వలను సెంటరు యొక్క శుభ్రత ను అంగన్వాడి కేంద్రం చుట్టూ పరిసరాలను పరిశీలించడం జరిగింది. మరియు ప్రీస్కూల్ పిల్లల ను వారితో మాట్లాడి వారి వారి యొక్క అభివృద్ధిని పరిశీలించారు. ఇంకా సెంటర్లో ఏమేమి అవసరం ఉన్నాయో అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. మరియు ప్రాథమిక పాఠశాల ను సందర్శించడం జరిగింది. అన్ని క్లాస్ రూములను పిల్లలను మధ్యాహ్న భోజనం ను సందర్శించడం జరిగింది. పిల్లలకు ఏమైనా ఇబ్బంది ఉన్నాయా వారినీ అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్యాప్స్ ఏమన్నా ఉన్నాయా అని హెచ్ఎం తో మాట్లాడడం జరిగింది అని తెలిపారు ఇచ్చట అంగన్వాడీ టీచర్ షీలా స్కూల్ టీచర్లు పాల్గొన్నారు

## జన్నవరంలో పెచ్చుమీరుతున్న వైసిపి అరాచకాలు బలవంతపు భూతగాదాలు, దౌర్జన్యాలు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

గద్దె దిగిన వైసిపి నాయకులు మండలంలోని జన్నవరం గ్రామంలో అరాచకాలు, బలవంతపు భూ తగాదాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అధికారం మారినను, వైసీపీ అరాచకాలు ఆగలేదు .... భూతగాదాలు కారణంగా జన్నవరంలో శుక్రవారం రాత్రి ఒకరిపై ఒకరు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వివరాల్లోకి వెళితే మోటూరు చిన్న అప్పారావు అనే వ్యక్తి బొగ్గు గణేష్ కు భూమిని అమ్మగా, అదే భూమిని తనకు అమ్మడని వైసిపి కు చెందిన సాలాపు మారినాయుడు గణేష్ తో గొడవపడి తీవ్రంగా గాయపరిచాడు. దీనిపై గణేష్ కుటుంబీకులు మాట్లాడుతూ తమ భూమిని ఆన్లైన్ అవలేదని, ఎవరి పేరునైతే ఉందో వారిని దొంగతనంగా తీసుకెళ్లి వైసిపి వాళ్ళు రిజిస్ట్రేషన్ చేయించుకుని భూమి, నాదనే దౌర్జన్యంగా దున్నుతూ భూమిగల వ్యక్తులు వెళితే ఇది నేను కొనుకున్నాను నీకు ఏమి సంబంధం అని కర్రలతో దాడి చేశారన్నారు. సాలాపు మారినాయుడు, వాళ్ళ కుటుంబీకులు దారుణానికి పాల్పడి, .... మిమ్మల్ని చంపేస్తానని, మిమ్మల్ని బ్రతకనివ్వమని, గవర్నమెంట్ మీది అయినా ఏమి పీకలేరని, గ్రామంలో ఇటువంటి పలు అరాచకాలకు వైసీపీ నేతలు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు దీనిపై చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు బాధితులని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ప్రయాణం చేయాలంటే ప్రాణాలతో చెలగాటం ఆడాల్సిందే

### అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల వైఫల్యం గిరిజన గ్రామానికి శాపం

### అమాయకత్వమే వారికి గ్రహ పాటు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ఆ గ్రామస్తులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలతో చెలగాటం ఆడాల్సిందే. అత్యవసర పరిస్థితుల్లో అష్ట కష్టాలు పడి గమ్యస్థానం చేరాలి , ఏమాత్రం అజాగ్రత్త వహించిన ఆసుపత్రిలో చేరక తప్పదు. ఎక్కడో మారుమూల ఏజెన్సీ ప్రాంతం అనుకుంటే పొరపాటే. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ శివారు జాజులపాలెం గిరిజన గ్రామానికి వెళ్లాలంటే గుంతల రహదారి పై ప్రయాణం చేయాల్సిందే. ఏమాత్రం అజాగ్రత వహించిన ఆస్పత్రి పాలు కావాల్సిందే. గ్రామంలో సుమారు 30 కుటుంబాలకు పైగా గిరిజనులు నివసిస్తున్నారు. గుడివాడ వరకు ఉన్న తారు రోడ్డు ఆ గ్రామానికి లేకపోవడంతో గ్రామస్తులు కొండగడ్డ దాటి తారు రోడ్డు వరకు నడిచి రావలసిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో గ్రామస్తులు అప్పటి ఉపముఖ్యమంత్రిని సంప్రదించగా రహదారి నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు. ప్రజలంతా సంతోషం వ్యక్తం చేశారు. అయితే వారి సంతోషం మూడు రోజుల ముచ్చట అవుతుందని భావించలేకపోయారు అమాయక గిరిజనులు. కొండగడ్డపై మధుమో నిర్మించేందుకు సిమెంట్ గొట్టాలను సైతం తీసుకువచ్చారు. అయితే ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ సమావేశానికి ఆ ప్రాంతంలో ఉన్న టిడిపి కార్యకర్త వీరిని ఆహ్వానించగా గ్రామస్తులంతా ఆ సమావేశానికి వెళ్లారు. టిడిపి సమావేశానికి వెళ్లారని భావించి రహదారి నిర్మాణం జరగకుండా సదరు ఉప ముఖ్యమంత్రి నిలిపివేశారనే విమర్శలు లేకపోలేదు. గిరిజనులు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా ఎవరు పిలిచినా వెళ్లడం వీరికి అలవాటు, అయితే అదే అలుసుగా తీసుకొని వారు టిడిపికి మద్దతుదారులుగా ముద్ర వేసి రహదారి నిర్మాణానికి బ్రేక్ వేసినట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. దీంతో రహదారి నిర్మాణం ఆదిలోనే నిలిచిపోయింది. దీంతో ఏమాత్రం వర్షం పడిన ఈ గ్రామానికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడక తప్పదు. ప్రస్తుతం వర్షాలకు రహదారి కోతకు గురవడంతో గుంతలు గుంతలు గా కాలువల గా మారిన రహదారిపైనే వీరు ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో రోగులను గర్భిణీలను తరలించాలంటే ప్రాణాలతో చెలగాట మాడాల్సిందే అనక తప్పదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మించాలని కోరుతున్నారు.



## వినాయకుల నిమజ్జనం జరిగే చోట వ్యర్థాలు లేకుండా చూడాలి

### - మహానగరపాలక సీఎంహెచ్వో రాజిరెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వినాయక నిమజ్జనం జరుగు ప్రదేశంలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని మహానగర పాలక సంస్థ సీఎం హెచ్ ఓ రాజారెడ్డి అన్నారు. శనివారం రోజున ఉర్సుచెరువు వద్ద జరుగు వినాయక నిమజ్జన ఫ్లాట్ ఫామ్ ను స్థానిక కార్పొరేటర్ మరుపల్లరవి ఎంహెచ్వో ఎం రాజేష్ లతో కలిసి పర్యటించినారు నిమజ్జనం రోజు వచ్చే భక్తులు తెచ్చే పూజ సామాన్లు ఇతర వస్తువులను ప్రధాన ద్వారం వద్దనే వారి వద్ద నుండి తీసుకోవాలన్నారు ఎట్టి పరిస్థితుల్లో చెరువులో వేయకుండా చూడవలసిన బాధ్యత జవాన్ లతో పాటు పారిశుద్ధ కార్మికులదేనన్నారు ఉర్సు చెరువు వద్దకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా లింక్అప్ రోడ్లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లను శుభ్రపరచాలన్నారు చెరువులో పూ టికతీత పనులు నీటిపారుదల శాఖ చేపడుతుందన్నారు మహానగర పాలక సంస్థ సూపర్వైజర్లు పసునూరి భాస్కర్ గోల్కొండ శ్రీను శానిటరీ ఇన్స్పెక్టర్ రాజు జవాన్లు క్రిష్ణ కిరణ్ లు ఉన్నారు.

## 0 సిటీ బీరన్న దేవాలయం లో గణపతిని దర్శించుకున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారము రోజున ‘ %ా% ‘సిటీ బీరన్న దేవాలయము నందు ప్రతిష్టించబడిన శ్రీ మహా గణపతికి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బీరన్న దేవాలయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించినారు. ఈ పూజా కార్యక్రమంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ కోశాధికారి అల్లే సంపత్ బీరన్న దేవాలయ యూత్ కమిటీ వారు పాల్గొనినారు. పూజ అనంతరము బీరన్న దేవాలయ యూత్ కమిటీ వారిచే రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేసినారు. ఈ సందర్భంగా ఛాంబర్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువత సామాజిక స్పృహ సేవ రంగాలలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.



## చెడు ప్రవర్తన విడనాడండి

### - ఆకతాయి యువతకు పోలీస్ కౌన్సిలింగ్

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చెడు ప్రవర్తన విడనాడి సత్ప్రవర్తన, వినయం కలిగి ఉండాలని ఆకతాయి యువతకు పోలీస్ సిఐ అప్పలరాజు శనివారం స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వినాయక చవితి, పండుగలు, నిమజ్జన ఉత్సవాలు సందర్భంగా మండలంలో చెడు నడత గల వారిని అందరిని పోలీస్ స్టేషన్ కు రప్పించి వారితో మాట్లాడారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అనుమానితులు, దుశ్చర్యలకు పాల్పడే వారినందరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని సీఐ తెలియజేశారు.



## పెరుగుతున్న గోదావరి వరద ఉధృత

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పట్టణం గోదావరి వరద ఉధృతంగా పెరుగుతున్న నేపథ్యంలో కొవ్వూరు ఎమ్మార్వో పి దుర్గాప్రసాద్ కొవ్వూరు గోష్పాద క్షేత్రం వద్ద శనివారం ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు మండల తహసీల్దార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎగువన భారీ వర్షాలు కురవడంతో మళ్లీ గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తుందని మొదటి ప్రమాదక హెచ్చరిక జారీ చేసి ఉన్నారని గోదావరి పరివాహక ప్రజలు ఎవరు చేపల వేటకు స్నానాలకు వెళ్ళరాదని తెలిపారు అనంతరం ఆయన గోదావరి వరద ఉధృతను పరిశీలించి రెవిన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## ఎంపీడీఓ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

నీలగిరి వార్త, కొండ మల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జడ్డు బాలరాజు రెడ్డి గారి పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు కొండమల్లేపల్లి విష్ణు కాంప్లెక్స్ లో మాంగల్య ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి గారితో కలిసి పాల్గొన్నారు. ఎంపిడిఓ జడ్డు బాలరాజు రెడ్డి గారిని శాలువా, పూలమాలతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి, శుభాకాంక్షలు తెలిపినారు. సుదీర్ఘ కాలం పాటు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎంపిడిఓ బాలరాజు గారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రజలను సక్రమంగా విధులను నిర్వర్తించడానికి వారి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ పొందిన బాలరాజు రెడ్డి గారు కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ప్రజలకు సేవలు అందించడానికి పదవులు శాశ్వతం కాదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ సలహాదారులు యుగంధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగవిరమణ జీవితంలో ఒక భాగం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పకుండా ఉంటుందని అలాగే ఉద్యోగ సమయంలో వారు చేసిన సేవలు విరమణ అనంతరం గుర్తుచేసే విధంగా వుంటాయని సూర్యాపేట జిల్లా డిఐఈవో బాలు నాయక్ అన్నారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఉద్యోగ విరమణ చేస్తున్న వాసిరెడ్డి విజయలక్ష్మి శంకర ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ , మేడే ప్రగతి నిరంజన్ రెడ్డి జూనియర్ లెక్చరర్ ల అభినందన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఐఈఓ బాల్ నాయక్ హాజరైనారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో పలువురు లెక్చరర్ లు పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 30 సంవత్సరాలకు పైగా సేవలందించి జూనియర్ కాలేజీలో చదివే పేద విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి శంకర్ ప్రసాద్, నిరంజన్ రెడ్డి లు తమ వంతు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యాదయ్య, నడిగూడెం ప్రిన్సిపాల్ విజయ నాయక్, తుంగతుర్తి ప్రిన్సిపల్ రాజా మోహన్ , అధ్యాపకులు, బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మి గణపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



రాష్ట్రంలోని విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పిఎస్ పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజైన శనివారం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుత్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో పుణ్య దంపతులచే వేద ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుని కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నియమిత భక్తులు, గణేష్ మాలాధారణ స్వాములచే సామూహిక శ్రీ లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త సులబుడగు శ్రీ లక్ష్మీ గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో పలువురు ప్రముఖులు, అధికారులు దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ,.... స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం, ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, పుణ్య దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష

## - డాక్టర్ సత్య శారద కలెక్టర్ మెజిస్ట్రేట్ వరంగల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లాలోనీ ప్రభుత్వ ఆసుపత్రులు సీకేఎం , ఎంజీఎం వరంగల్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, సూపరింటెండెంట్ , ఆర్ ఎం ఓ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం వరంగల్ కలెక్టరేట్ చాంబర్లో డాక్టర్ సత్య శారద కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతలో జరిగినది. ముందుగా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు తెలుసుకొని వాటిలో ఉన్న సమస్యలను అధిగమించడానికి పరిష్కార మార్గాలను తెలిపారు.

సికేఎం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల్లో అంతరాయాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేడియాలజిస్ట్, మత్తు డాక్టర్ల ,కొరత ఉండటం వలన సేవలు అందించడానికి అంతరాయం జరుగుతున్నది అందువలన వెంటనే స్పందించి ఎంజిఎం నుండి రేడియాలజిస్టును, మత్తు డాక్టర్లను డిప్యూటీషన్ పైన సీకేఎం లో పనిచేయడానికి ఆదేశాలు జారీ చేశారు. ఎంజీఎం ఆసుపత్రికి రెగ్యులర్ సూపరింటెండెంట్ ఏర్పాటుకు డీఎంఈ హైదరాబాద్ వారి తో మాట్లాడి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందులో పని చేసే డాక్టర్లు సమయపాలన పాటించాలని, ప్రతి రోజు డాక్టర్ల పేర్లు ,డిపార్ట్మెంట్ ,సెల్ నెంబర్ డిస్ప్లే చేయాలని ఆదేశించినారు. ఎవరైనా సమయపాలన పాటించకుంటే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .ఎంజీఎం లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉన్నందున అట్టి ఇన్ఫారాస్ట్రక్చర్ కొరకు మంత్రులను లేదా డిఎంఈని సంప్రదించి తగిన సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపినారు .ప్రజలు వారి ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చినప్పుడు వారికి తగిన వైద్య సేవలు అందించాలని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది



సమన్వయముతో పనిచేసి సమయపాలన పాటించి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగులు కార్యస్థానంలో ఉంటూ సమయపాలన పాటించి సేవలందించాలని, ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం సూపరింటెండెంట్ కిషోర్, డిప్యూటీ డాక్టర్ మురళి , సీకేఎం హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట సూపర్డెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనదాస్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 30.

పెద్దమండవ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు గ్రామపెద్ద కోడె నాగేశ్వరరావు ఒక్కొక్కరికి పదకొండు వేల రూపాయల చొప్పున మొత్తం యాభై ఐదు వేల రూపాయలు బహుమతిగా అందించారు. విద్యార్థుల విజయాన్ని అభినందించిన ఆయన ప్రతిభను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొనగా, అందించిన ప్రోత్సాహం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపి ఇది ఇతరులకు స్ఫూర్తినిస్తుందని అన్నారు.




# నేలకొండపల్లిలో మంద కృష్ణ మాదిగ సభకు ముదిగొండ ప్రజల భారీ హాజరు

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 30.

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నేలకొండపల్లిలోని శంకర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సభకు ముదిగొండ మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండల అధ్యక్షుడు గుంజులూరు రాంబాబు ఆధ్వర్యంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు భారీగా హాజరై మద్దతు తెలిపారు.సభలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గుంజులూరు రాంబాబు, ఉపాధ్యక్షుడు సైదా పాషా, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి గుర్రం రాము పాల్గొన్నారు. అలాగే ఎం.ఎస్.పి. మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరావు, గ్రామ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.ఈ సభలో ప్రజలు ఐక్యంగా తమ సమస్యలు, హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టంగా ప్రకటించారు.



# ముదిగొండ జూనియర్ కళాశాలలో ప్రేరణ కార్యక్రమం

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 30.

ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా కళాశాలలో ప్రత్యేక ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీజ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "కష్టపడితేనే జీవితంలో ఏదైనా సాధించగలం, ప్రతిభను నమ్మకంతో కలిపితే విజయాలు సాధ్యం అవుతాయి" అని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ రవికిరణ్, ఐఆర్ఎంఎస్ మనోజ్ కుమార్, డీఐఈఓ రవిబాబు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. పదవీ విరమణ చేసిన ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ సేవలను అందరూ కొనియాడి, ఆయన విద్యారంగానికి చేసిన కృషి గుర్తుండిపోతుందని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొని శ్రీనివాస్‌కి ఘనంగా వీడ్కోలు తెలిపారు.




# బీసీ టాక్ ఆధ్వర్యంలో "సోయి"బిబీసీ ఉద్యమ సాహిత్యం పుస్తకావిష్కరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ (బీసీ టాక్) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ రచించిన " సోయి బీసీ ఉద్యమ సాహిత్యం " అనే పుస్తకావిష్కరణ జరిగింది. పుస్తక రచయిత డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 1990ల మండల్ ఉద్యమం తర్వాత ఇప్పుడు జరుగుతున్నది మండల్ 2 అని..బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు రాజ్యాధికార దిశగా సాగాలని జ్ఞానాన్ని ప్రబోధించే పుస్తకమే ఈ సోయి అని వివరించాడు. ఈ కార్యక్రమంలో బీసీ టాక్ బాధ్యులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ డాక్టర్ బ్రహ్మయ్య సతీష్ గౌడ్ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ డాక్టర్ సాంబశివరావు డాక్టర్ నాగయ్య డాక్టర్ ఉమాశంకర్ డాక్టర్ కృష్ణ సుమంత్ డాక్టర్ మహేందర్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ శ్యామ్ సుందరాచారి డాక్టర్ గోపి డాక్టర్ మోహన్ డాక్టర్ మహేందర్ డాక్టర్ వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు పదవీ విరమణ పొందిన వారిలో , ఎస్. ఐలు యాకుబ్ మొహినూద్దీన్, మహమ్మద్ అలీ, రాధే శ్యామ్ శర్మ, యాదగిరి, నందమ చారి, ఏ.ఎస్. ఐలు జీలాని, సురేందర్, హెడ్ కానిస్టేబుళ్ళు ముత్తయ్య, యాకుబ్ పాషా, శ్రీనివాస్ వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర,ఆర్. ఐలు సతీష్,స్పర్జన్ రాజ్,శ్రీనివాస్, శ్రీధర్ చంద్రశేఖర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.పోలీస్ జాగిలాని కి పదవీ విరమణ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో 12 వసంతాలు సేవలందించిన పోలీస్ జాగిలం బ్రోనో కు పోలీస్ అధికారులు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్ఘ కాలంగా సేవలందించిన బ్రోనో ను ఘనంగా సత్కరించారు. ట్రాకర్ జాగిలంగా గుర్తించబడిన బ్రోనో పోలీస్ శాఖలో చేరిన నాటి నుండి 15 కేసులు నిందితులను గుర్తించడంతో పాటు జాతీయ పోలీస్ డ్యూటీ మీట్లలో బ్రోనో పలు పతకాలను సాధించింది. ప్రస్తుతం దీని శిక్షకుడిగా ఏ. హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ వ్యవహారించారు.

# 25వ డివిజన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమం

## పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బస్వరాజు శ్రీమాన్ శిరీష

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లో 25 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ డివిజన్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి ఒక్కరు కూడా ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో %జూ% అలీ ,ఆర్పీలు మరియు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితునికి అప్పగింత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీసు సెంటర్లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్ ఆమీన్ కు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఒక మొబైల్ ఫోన్ దొరకగా అక్కడ ఉన్న వాహనదారులందరినీ అడిగి అతని ఆచూకీ తెలుసుకొని మొబైల్ ఫోన్ యజమానికి అప్పగించారు. సుమారు మొబైల్ ఖరీదు 40వేల రూపాయలు విలువ ఉంటుందని యజమాని తెలిపారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ దొరకడంతో యజమాని తో పాటు వాహనదారులు హర్షం వ్యక్తం చేసి ట్రాఫిక్ హెూమ్ గార్డ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# న్యూ లక్ష్మీపురం రైతు కుటుంబానికి బీమా చెక్కు అందజేత

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 30.

ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతు బాణాల చక్రపాణి ఇటీవల మరణించగా, ఆయన కుటుంబానికి సొసైటీ తరఫున బీమా చెక్కు అందజేశారు. సొసైటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తుపాకు యలగొండ స్వామి రైతు భార్య అరుణకు రూ.50 వేల బీమా చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ భట్టు పురుషోత్తం, సీఈవో వెంకటరత్నం, సిబ్బంది భాషా, మధు జాన్మియా, ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ, రైతుల కుటుంబాలు కష్టాల్లో ఉండకుండా చూడటం తమ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. రైతులు ఎదుర్కొనే సమస్యల సమయంలో సొసైటీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుటుంబానికి అందించిన ఈ ఆర్థిక సహాయం కొంతవరకు భరోసానిస్తుందని ఆయన పేర్కొన్నారు.అలాగే, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటు సొసైటీలు కూడా ముందుకు వచ్చి సహాయం అందించడం అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సిబ్బంది చక్రపాణి కుటుంబాన్ని ధైర్యంగా నిలబడాలని కోరుతూ సంతాపం తెలిపారు.



# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

## కుడా విసి జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖిలా వరంగల్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి , సుందరికారణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కుడా వైస్ చైర్పర్సన్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ కుడా అధికారులతో కలిసి ఖిలా వరంగల్ లోని తూర్పు, పడమర, పశ్చిమ, ఉత్తర కోటలలో క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గుండు చెరువు సుందరికరణ పనులను పరిశీలించారు. గుండు చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా చేపడుతున్న అడ్వెంచర్స్ స్పోర్ట్స్, వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్ట్ పనులను పరిశీలించారు. కోట చుట్టూ మోట్ జీవ పునరుద్ధరణ (బయో డైవర్సిటీ) పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, డీఈ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కాంగ్రెస్ ద్వేష పూరిత పార్టీ

## మోడీ కి రాహుల్ బహిరంగ క్షమాపణ చెప్పాలి. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దేశం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ని అకారణంగా దూషించడమే కాక ఆయన తల్లిపై కూడా అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తలు చేయడం సిగ్గుచేటని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ చౌరస్తాలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.గంట రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వేషపూరిత పార్టీ అని, దానికి విలువలంటూ లేవని విద్వేషాలను రెచ్చగొట్టడమే ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నైజం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ అధికార్ యాత్ర పేరుతో బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాల్లో ఆ పార్టీ కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ ఆయన తల్లి పై అభ్యంతరకర రీతిలో వ్యాఖ్యలు చేయడం, దానిని రాహుల్ గాంధీ వాటిని ఖండించక పోవడం ఆయన విష సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు. విదేశీ సంస్కృతిలో పుట్టి పెరిగిన రాహుల్ గాంధీకి తల్లి విలువ ఏం తెలుసు అని ప్రశ్నించారు. ఓట్ల రాజకీయాల కోసం కన్నతల్లిని రాజకీయాల్లోకి లాగి విషపు ఆనందాన్ని రాహుల్ గాంధీ పొందుతున్నారని ఘాటుగా విమర్శించారు. జరిగిన దానికి బాధ్యత వహిస్తూ రాహుల్ గాంధీ వెంటనే ప్రధాని మోదీ ఆయన తల్లికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్ళని ఆయనను ఆయన తల్లి విలువలతో పెంచిందని మరి విదేశాల్లో పుట్టి పెరిగిన సోనియమ్మ రాహుల్ గాంధీకి నేర్పిన, విలువలు ఇవేనా అంటూ ధ్వజమెత్తారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ఓ ఆదర్శవంతమైన తల్లిని ఇలా తన స్వార్థం కోసం వాడుకోనే రాహుల్ గాంధీ దిగజారుడుతనాన్నీ దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని గంట రవికుమార్ వెల్లడించారు.

దేశ ప్రధాని అవుతానని కలలుగా అంటున్న రాహుల్ కు రానున్న రోజుల్లో కనీసం డిపాజిట్ కూడా రాదని పేర్కొన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మరింతగా దిగజారుతోందని విమర్శించారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ దిగజారుతానానికి ప్రజలు ఆ పార్టీని మరింతగా చీకొడతారని గంట రవికుమార్ పేర్కొన్నారు.బీహార్లో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ విద్వేషపూరిత సంస్కృతికి రాహుల్ గాంధీ ఆద్యం పోస్తున్నారని విమర్శించారు కాంగ్రెస్ ఎన్ని కుయుక్తులు పండిన దేశ ప్రజలు చూస్తున్నారని వారికి తగిన గుణపాఠం కచ్చితంగా చెబుతారని గంట రవికుమార్ పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం అనుక్షణం ప్రజా సంక్షేమం



కోసం పాటుపడుతోందని రవికుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ఓట్లు తెచ్చి పెడతాయని ..ఇలా దిగజారుడు వ్యాఖ్యలతో కాదని రవికుమార్ కాంగ్రెస్కు చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్పా, మహిళా మోర్చా నాయకురాలు పిట్టల సరస్వతి, మార్త ఉషారాణి, స్వర్ణ, రాజేశ్వరి, ఉమాదేవి, స్వరూప,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, ఫైర్తా ఆనంద్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్,జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్ శ్రీరామోజు మోహన చారి, కార్యాలయ కార్యదర్శి పెద్ది నవీన్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అపురూప రజనీష్, బోరిగం నాగరాజు, బిజెపి నాయకులు కర్నే రవీందర్, అంకాల జనార్ధన్, వైట్ల గణేష్, మామిడాల సతీష్, అల్లి అజయ్, జెట్లింగ్ శివ, గోల రాజకుమార్ మడిపల్లి నాగరాజు గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులు,దివ్యాంగులకు సమస్యలను సత్వరంగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేక ప్రజావాణిలో అందించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వృద్ధులు, దివ్యాంగుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారులు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు.గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

- నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి

నగర పరిధిలో పలు నిమజ్జన ప్రాంతాల పరిశీలన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా పరిధి లోని బెస్థం చెరువు ఉర్సు చెరువు బంధం చెరువు ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లను.కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా బల్దియా తరపున అన్ని ఏర్పాట్లు చేయాలని ట్రాష్ కలెక్టర్ యంత్రం ద్వారా చెరువుల్లో కొనసాగుతున్న పూడిక తీత గుర్రపు డెక్క తొలగింపు పనులను ఇరువురు పరిశీలించారు. ఇరిగేషన్ వారి సహకారం తో పగడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బల్దియా ద్వారా రహదారులపై గ్రావెల్, తగినంత లైటింగ్,, శానిటేషన్ లో భాగం గా ఎప్పటికపుడు నిమజ్జన పరిసరాలు శుభ్రం గా ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్ అరుణ విక్టర్ మరుపల్ల రవి మానస రాంప్రసాద్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఇరిగేషన్ ఈ ఈ శంకర్ బల్దియా ఈ ఈ లు సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు రవికిరణ్ సతీష్ రాగి శ్రీకాంత్ ఇరిగేషన్ డి ఈ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

నగర మేయర్ గుండు సుధారాణి

ఆర్ ఓ యూసుపుద్దీన్ పదవి విరమణ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ (జే ఏ సి)ఆధ్వర్యం లో ఆర్ ఓ యూసుపుద్దీన్ పదవి విరమణ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న ఆర్ ఓ శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని పన్ను ల విభాగం లో పన్ను వసూళ్ల లో నిబద్ధత తో పని చేసి మిగతా ఉద్యోగులకు ఆదర్శం గా నిలిచారని, ఇంతటి అంకిత భావం తో పనిచేసే ఉద్యోగి పదవి విరమణ పొందడం ఒక వైపు సంతోషాన్ని మరో వైపు బాధను కలిగిస్తుందని మేయర్ అన్నారు.కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్ల కు సంబంధించి ఎలాంటి సవాలు నైనా స్వీకరించడానికి ఆర్ ఓ సన్నద్ధం గా ఉండేవారని వారికి సూచించిన లక్ష్యాన్ని దిగ్విజయం గా పూర్తి చేశారని కితాబిచ్చారు. పదవి విరమణ అనంతరం కుటుంబంనకు అధిక సమయం కేటాయించి సంతోషం గా గడపాలని అన్నారు.అనంతరం మేయర్ కమిషనర్ లు ఆర్ ఓ ను శాలువా జ్ఞాపిక తో సత్కరించారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రవీందర్ సమ్మయ్య ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి జే ఏ సి అధ్యక్షులు బోట్ల రమేష్ ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్ గౌ.అధ్యక్షులు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.




## శ్వేతార్కలో ప్రారంభమైన ఏకాహం ఘనంగా జరిగిన తాంత్రిక పూజ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు 2025 గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా నేడు దేవాలయంలో ఘనంగా తాంత్రిక పూజలు నిర్వహించడం జరిగింది గొల్లలకుంట శ్రీనివాస్ గొలనకొండ శ్రీనివాస్ ఈ యొక్క పూజ కార్యక్రమం చేశారు. నేడు ఏకాహం ప్రారంభమైనది 24 గంటల పాటుగా ఓం గం గణపతియే నమః అని నామస్వరులతో చెప్పడం జరుగుతుంది బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు దేవులపల్లి సదానందం కమటల భాస్కరరావు క్రాంతి రాజేష్ కళ్యాణి శర్మ తదితరులు స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## ముదిగొండలో వినాయక నిమజ్జనానికి డీజేలకు నో సీఐ హెచ్చరిక

**ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 30.**



ముదిగొండ మండల కేంద్రం సహా మండల పరిధిలోని గ్రామాల్లో జరిగే వినాయక నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని సీఐ వడ్డేపల్లి మురళీ స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా డీజేలను వాడినా, రాజకీయ పాటలు పెట్టినా లేదా పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిమజ్జనానికి కేటాయించిన సమయానికి ఊరేగింపును పూర్తి చేయాలని, ఎవరు గొడవలు లేదా అల్లర్లకు పాల్పడకూడదని ఆయన సూచించారు. బైకులతో రైసులు చేసినా, డీజేలు వాడినా వెంటనే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు మండలమంతా పోలీసుల పర్యవేక్షణలో ఉందని, ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ మురళీ కోరారు.

## కోరేం అంగన్వాడి స్కూల్ లో ఈసిసిఇ డే మరియు ఏఎల్ఎంఎస్సి కమిటీ మీటింగ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం అంగన్వాడి స్కూల్ లో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆదర్యం లో ఈసిసిఇ డే మరియు ఏఎల్ఎంఎస్సి కమిటీ మీటింగ్ జరిగింది సభ్యులు రొమాల సంగీత కోరేం అంగన్వాడి రెండవ సెంటర్లో సూపర్వైజర్ నిర్మల అంగన్వాడి టీచర్ గర్భిణీ స్త్రీలకు బాలింతల గురించి పోషక విలువ గురించి తెలిపారు కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంగన్వాడీ టీచర్ రమ గర్భవతులు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## తిరుమల తిరుపతి దేవస్థానం వారి ధార్మిక కార్యక్రమాలు ముగింపు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం, శనివారం స్థానిక గుంటూరు పల్లె నర్సంపేట మండలం, శ్రీ రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ధర్మాచార్య దాస్యం. రంగనాధ స్వామి 5 రోజుల పాటు శ్రీరామాలయం గుంటూరు పల్లెలో భక్తులు గ్రామస్తులు మహిళచే ఆధ్యాత్మిక భజనలు, పారాయనాలు కుంకుమ పూజలు, భగవద్గీత రామాయణం, బాగవతం పై ఉపన్యాసం మహిళా భక్తులచే సౌభాగ్యం సిరి సంపదలకై లక్ష్మీ అమ్మవారి కి కుంకుమ పూజలు నిర్వహించారు, తోలుత హిందూ ధర్మ ప్రచార భక్త మండలి చే శ్రీ రామ భజనలు కోలాటాలు జరిగాయి, ఈ సందర్బంగా ధర్మాచార్య రంగనాధ స్వామి మాట్లాడుతు భక్తి శ్రద్దలతో భారతీయ సంస్కృతి, కట్టుబాట్లు కాపాడాలని ఆలయ దర్శనం చేవకోవాలని తిరుపతి దేవస్థానం వారి రక్షా కంకనాలు అందరికి అందించినారు, అనంతరం తీర్ధ ఘోష్ఠి తో కార్యక్రమం ముగించారు.




## ఉద్యోగ జీవితంలో ఉత్తమ సేవలను అందించిన సమ్మయ్య

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కలెక్టరేట్ సూపరింటెండెంట్ దేవులపల్లి సమ్మయ్య ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు హనుమకొండ రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో దేవులపల్లి సమ్మయ్య ఉత్తమ సేవలను అందించారని, వారి సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టరేట్ లో తహసీల్దారు హోదాలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్య కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవులపల్లి సమ్మయ్య సహోద్యోగులలో మృదు స్వభావిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. భావి జీవితంలో ఆనందోత్సాహాలతో కుటుంబ సభ్యులు, స్నేహితులలో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేవులపల్లి సమ్మయ్య రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో ఉద్యోగ ప్రస్థానంలో మంచి పేరును తెచ్చుకున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ఇతర అధికారులు, టీజీవో టీఎన్జీవో సంఘాల నాయకులు పాల్గొని పదవీ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్యకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన దేవులపల్లి సమ్మయ్య దంపతులకు కలెక్టర్ జ్ఞాపికను అందజేశారు. రెవెన్యూ, ఇతర అధికారులు శాఖల అధికారులు, టీజీవో, టీఎన్జీవోస్ సంఘాల నాయకులు శాలువాలు పూలమాలలతో సమ్మయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో, టీఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లా నాయకులు జగన్మోహన్ రావు, రాజేష్ కుమార్ గౌడ్, మాధవరెడ్డి, తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# పాత పెన్షన్ సాధన పోరాట సభను విజయవంతం చేయండి

## - పోస్టర్ ఆవిష్కరణ చేసిన డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

2004 సెప్టెంబర్ ఒకటి నుండి అమలులోకి వచ్చినటువంటి కొత్త పెన్షన్ విధానం ఉద్యోగుల ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని కొత్త పెన్షన్ విధానం రద్దు కొరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు సెప్టెంబర్ 1వ తేది రోజున నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులందరూ తరలివచ్చి కొత్త పెన్షన్ విధానం పై ఉన్నటువంటి వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియ జేయాలని జెడ్పిహెచ్ కోనాయపల్లిలో డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘు శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు

ఈ పోస్ట ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కొరకు టీజాక్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1నుండి నుండి నిరసన కార్యక్రమాలు ఉన్నాయని సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు సిపిఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు విస్మరించకుండా సీపీఎస్ మహమ్మారిని రద్దు చేసినతరకు ప్రభుత్వంపై పోరాటం చేయడంలో భాగస్వామ్యులు కావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు నారాయణరెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్ మంగళగిరి చక్రపాణి నిజానపు పర్శ రాములు దేశెట్టి మల్లేశం ఎలగందుల శ్రీనివాస్ వెంగళ శ్రీనివాస్ ఐలయ్యతదితరులు పాల్గొన్నారు



# భీమేశ్వరాలయంలో కాంట్రాక్టర్ ను తొలగించాలని బిజెపి పట్టణ నేతల డిమాండ్

## నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్

వేములవాడ పట్టణం లో భీమేశ్వర దేవాలయం అభివృద్ధి పనులు అన్యమతస్తుల చేత జరుగుతున్నాయంటూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు దేవస్థానం ఈవో రమాదేవి కు లిఖితపూర్వక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ భీమేశ్వరాలయంలో చెప్పులు వేసుకుని అన్యమతస్తులు పనులు చేయడం హిందూ భావాలను దెబ్బతీసింది వెంటనే సదరు కాంట్రాక్టర్ ను తొలగించి మరొక కాంట్రాక్టర్ ద్వారా పనులు కొనసాగించాలి అని డిమాండ్ చేశారు అలాగే రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాల సమయంలో దర్శనాలు నిలిపివేయకుండా చూడాలని ఈవో కు సూచించారు ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు బిజెపి నాయకులు పట్టణ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు బీజేపీ పట్టణ నాయకులు హన్మాన్లు శ్రీనివాస్ కృష్ణ రాజేందర్ రాహుల్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు



# బిజిఆర్ టైగర్స్ యూత్ భగవంతరావునగర్ ఆధ్వర్యంలో అన్నదానం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శనివారం రోజున సాయంత్రం ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు అన్నదాత బాసావేణి శ్రీనివాస్ అనవేణి రచన మహేష్ శివ సాయి ఆధ్వర్యంలో 200 మంది వరకు అన్నదానం చేశారు బిజిఆర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అన్నదానం ప్రసాదం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు భగవంతరావునగర్ 27 వార్డ్ లో గత కొన్ని సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తున్నం అని బిజిఆర్ యూత్ టైగర్స్ సభ్యులు తెలిపారు ప్రతి ఒక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సభ్యులు తెలిపారు.







# హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి పై కేసు నమోదు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

భూతగాదాలో అత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్పై జోగారావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చోడవరం మండలం. జన్నవరం గ్రామంలో భూమి గొడవ కారణంగా, అదే గ్రామానికి చెందిన బొగ్గు గణేష్, అతని కుమార్తె బొగ్గు మాలతీలను కర్రతో తీవ్రంగా కొట్టి గాయపరిచి, హత్యా యత్నానికి పాల్పడిన సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు సాలాపు మారునాయుడు పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్కు తరలించడం జరిగిన్నారు.

# జి ఆర్ కాలనీలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు

నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి

ఎడతెరిపి లేకుండా వర్షాల కారణంగా కామారెడ్డి లోని జి ఆర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇళ్లన్నీ బురదమయం కావడం వలన ఈరోజు రోటరీ క్లబ్ అలాగే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇళ్లను శు భ్రపరచడంలో వారికి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సహాయం చేయడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి క్లీన్ చేస్తూ వారికి అండగా ఉన్నామని చెప్పి ,సపోర్ట్ చేస్తూ అలాగే మధ్యాహ్నం అక్కడున్న వారందరికీ భోజన వసతి కల్పించడం జరిగింది. ఇందుకు కామారెడ్డి కలెక్టర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విపత్కర సమయంలో రోటరీ క్లబ్ ముందుంటుందని తెలియజేస్తూ కామారెడ్డి లో ఇప్పటివరకు ఇలా జరగలేదని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి ధైర్యాన్ని అందిస్తూ ముందుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ , %=ఖ% విద్యా సంస్థల ప్రతినిధులు ,వివిధ సంస్థలు మరియు రోటరీ అధ్యక్షులు శంకర్, సెక్రటరీ సబ్బని కృష్ణ హరి ట్రెజరర్ వెంకట రమణ,రోటరీ మెంబర్స్ రాజనర్సింహారెడ్డి,సుధాకర్,బాలకిషన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ రావు,శ్యామ్ గోపాల్, నాగరాజు ,నవీన్ కుమార్, గిరిగంటి లక్ష్మీనారాయణ,ఆర్మీ కోచ్ రాజేష్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో వైభవంగా గణేష్ నిమజ్జనం వేడుక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శనివారం వినాయక చవితి సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యార్థులు ఆటపాటలతో వేడుకకు ప్రత్యేక శోభ తీసుకు రావడంతో కోలాహలం నృత్యాలు మరియు పాటలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా స్కూల్‌లో విద్యార్థులచే వినాయకుడిపై డ్రాయింగ్ ఎస్సే రైటింగ్‌లు నిర్వహించబడ్డాయి కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా విద్యార్థులలో మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే మనస్తత్వాన్ని పెంపొందించే గొప్ప అవకాశంగా నిలిచిందన్నారు ఈ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ హరికిషన్ శివ సాయి చరణ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# వేములవాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు అన్నదాత బోనాల శివ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ గౌరవ అధ్యక్షుడు నామాల పోచెట్టి ఉపాధ్యక్షుడు ఉప్పుల దేవరాజు వరి లక్ష్మీ నారాయణ నామాల శేఖర్ కోశాధికారి రామతీర్థం వెంకన్న నాయకులు రామతీర్థం రాజు చిలుక రమేశ్ నామాల లక్ష్మీ రాజం మరియు కుల భాంధవులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# బతుకమ్మ తెప్ప వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమం

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు యాదగిరి ప్రసాద్ రావు నరాల దేవేందర్ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ సిరిగిరి చందు జోగిని శంకర్ నరాల శేఖర్ కొండ కనకయ్య, కందుల క్రాంతి ముద్రకోల వెంకన్న మ్యాకల శ్రీనివాస్ వాసాల శ్రీనివాస్ కృపాల్ గణేష్ సందీప్ హరీష్ గౌడ్ గుడిసె దేవరాజు మధు పర్వేజ్ రఫీక్ బాబు బొల్లం దేవరాజు సయ్యద్ వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు





# రాజన్న ఆలయ నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈవోగా రమాదేవి బాధ్యతలు స్వీకారణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రాజన్న ఆలయంలో నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈవోగా ఎల్.రమాదేవి బాధ్యతలు చేపట్టారు రమాదేవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు స్వస్తి వచనాలతో వారిని స్వాగతించారు కళ్యాణ మండపంలో వేద పండితులు మరియు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ నిర్వాహక అధికారి జి.శ్రావణ్ కుమార్ స్వామివారి ప్రసాదం మరియు చిత్రపటాన్ని రమాదేవి కి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ వెల్లి సంతోష్ వి వెంకట ప్రసాద్ ఎం రాజేందర్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ బొడుసు మహేష్ మరియు ఆలయ వేద పండితులు పాల్గొన్నారు.







# ఘనముగాసంకష్టహరమహాగణపతి నవరాత్ర మహోత్సవం

అధిక సంఖ్యలో భక్తులు పూజ లో పాల్గొనాలని వేద పండితుల ఆహ్వానం

నీలగిరి వార్తఉమ్మడి జిల్లా ప్రతినిధి...

(తేది:26-08-2025 మంగళవారము నుండి తేది:05-09-2025 శుక్రవారము వరకు) శ్లో.సిద్ధిబుద్ధి ప్రదందేవం విద్యాజ్ఞాన ప్రదాయకమ్ కామారెడ్డి గణాధీశం వందే సంకష్టహరకమ్ అస్మత్కుల వరేణ్యులు,ప్రాతఃస్మరణీయులు వే.మూ.బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురు దంపతుల ఆశీస్సులతో ధార్మిక,ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి తెలంగాణ కాశీపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో రేపు అనగా ఆగస్ట్ 31 ఆదివారము రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గణపతి దీక్షాధారులచేత ఏకవింశతి సోపాన(21 మెట్లతో పడి పూజ)విశేష పూజా మరియు గణపతి ప్రీతికై 56 రకాల స్వీట్లతో ఛప్పన్ భోగ్ నివేదన తదనంతరము మధ్యాహ్నము 2 గంటల నుండి భక్తులందరికి అన్నప్రసాద వితరణ జరుగును.కావున భక్తమహాశయులందరూ తమ సకుటుంబ సపరివార సమేతముగా శ్రీ సంకష్టహరమహాగణపతి స్వామి వారిని దర్శించి ఆశీస్సులు పొందగలరని పురోహితులు తెలిపారు. బ్ర.శ్రీ యజ్ఞం సంపత్కుమార శర్మ,(ప్రధానార్చకులు)సెల్ -8885299917. ఆలయ కమిటి :1..శ్రీ సుతారి అంజయ్య (అధ్యక్షులు)సెల్: 94419544942..శ్రీ బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)సెల్: 99510531813..శ్రీ బెల్దె విశ్వనాథం (కోశాధికారి)సెల్: 9848149611 మరియు కార్యవర్గ సభ్యులు.శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),కామారెడ్డి (జిల్లా %ు% మం),తెలంగాణ.



# భారీ వర్షాలు వరదల దృష్ట్యా ఓటర్ల జాబితా ప్రక్రియ గడువు పొడిగించాలని ఎలక్షన్ కమీషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి!

ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఆగస్టు 30 ఆఖరు తుది జాబితా సెప్టెంబర్ రెండున ప్రకటన

పాలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లాలోని గ్రామపంచాయతీల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేసి జిల్లావ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచిన ఓటరు జాబితాలో రాజకీయపార్టీల ప్రతినిధులు ప్రజలు ఇట్టి ఓటరు లిస్టును పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అభ్యంతరాలుంటే ఆగస్టు 30 లోపున మండల పరిషత్ లో తెలియజేయాలని పలు అభ్యంతరాలకు సంబంధించిన ఫారాలు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు వరదల వల్ల గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లు తెగి కల్వర్టులు చెడి పోయి ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా పొలాలు నీట మునిగి పంటలు పశువులు దెబ్బతిని చెరువులకు గండ్లుపడడమే కాకుండా రవాణా వ్యవస్థ స్తంభించి పోయి కూలిన స్తంభాలతో దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్ లతో కుప్ప కూలిన విద్యుత్ వ్యవస్థలో ప్రజలు ఉన్న సమయంలో వారికి అండగా ఉండాల్సిన పార్టీల నేతలు ఓటర్ ప్రక్రియ షెడ్యూల్ లో పాల్గొనడం ఇబ్బంది కరంగా మారిన దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో వర్షాల వలన నష్ట పోయిన ప్రజలు ఇంకా ఇప్పటికే రాష్ట్రంలో సమగ్ర కుటుంబ కులగణన సర్వే శాస్త్రీయంగా పారదర్శకంగా సంపూర్ణంగా పకడ్బందీగా జరుగలేదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు అమలులో ఆర్డినెన్సు అమల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న విమర్శలను దృష్టిలో ఉంచుకొని అధర బాదరగ కాకుండా మరికొంత గడువు కేటాయించి పటిష్టవంతంగా సంపూర్ణంగా ఓటర్ల తుది జాబితాను చేర్పుల మార్పుల సవరణలను పకడ్బందీగా చేయాలని అందుకు గాను మరింత గడువు పొడిగించాలని ఎలక్షన్ కమీషన్ కు రాష్ట్ర ప్రభుత్వానికి నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ విస్సింటి హన్మండ్లు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆకలి అమ్మేసింది! కను చూపుమేర కోనేసారు!

**దేవరాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

ఆకలేసి అవసరానికి అమ్మేస్తె కనుచూపుమేర ధనవంతులు అసైన్డ్ భూములు కోనెస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు శనివారం వారం నాడు వాలాబు పంచాయతీలో పర్యాటించి అమ్మకాలకు గురైన అసైన్డ్ భూములనుపరిశీలించారు,అనంతరం మాట్లాడారు,ప్రభుత్వ పేదలు సాగుచేసుకుంటున్న భూములు గుర్తించి గిరిజనులకు అసైన్డ్ చేసి దప దఫాలుగా పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు విటిని 9/77 యాక్టు ప్రకారం అమ్మకాలు కోనుగోళ్ళు చేయాడానికి వీలులెదన్నారు కాని గిరిజనులు ఆకలి అవసరాసాన్ని,, అసారగా తీసుకోని కోంతమంది ధనవంతులు 99 సంవత్సారాలు లీజు పేరుతో కోనుగోలు చేసి సరుగు జీడీ పామ్ అయిల్ వంటి పంటలు వేసెసి అదే భూముల్లో గిరిజనులను కూలీలుగా వాడు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు,ఇప్పటికే 40 శాతం భూములు అమ్మకాలు జరిగి పోయాయని,తెలిపారు కొంతమంది అదే పనిగా గిరిజన గ్రామాల్లో తిరిగి ఫైనాన్స్ వ్వపారాలు గోర్రెలు మేకలు వంటి వి గిరిజనులకు ఇచ్చి ఆవి తీర్చలేక పోతే భూములు వ్రాయించేసు కుంటున్నారని తెలిపారు,చింతలపూడి పంచాయతీ లోను వాలాబు పంచాయతీ లోను రెండు ప్రభుత్వ హాస్టల్స్ మంజూరు అయితే స్థలాలు లేక పనులు ప్రారంబించలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు ఇంతటి దౌర్భాగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లెవన్నారు 9/77 యాక్టు ప్రకారం ప్రకారం గిరిజనులు ధళితులు అసైన్డ్ భూములు అమ్మిన లీజులకు ఇచ్చిన, అదికారులు స్వాదీనం చేసుకోని మరల పట్టాదారుని తిరిగి అప్పగించ వచ్చునని చట్టంలో స్పష్టంగా ఉందన్నారు కాని అమ్మకం దార్లు పిర్యాదు చేయడం లెదని రెవెన్యూ అధికారులు చేబుతున్నారని నిజానికి పట్టాదార్లు పిర్యాదు చేసిన చేయక పోయిన భూమిని గుర్తించి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసు కోవచ్చునని తెలిపారు గతంలో చింతల పూడి పంచాయతీలో 66 ఎకారాలు సీలింగ్ భూములు గిరిజనులు అమ్మేస్తె జిల్లా కలెక్టర్ అదేశాలుతో వెంటనే తిరిగి గిరిజనులకు ఆ,భూములు అప్పగించే సారని పేర్కొన్నారు కె కోటపాడు మండలం వి,సంతపాలెంలో 18 ఎకారాలు ధళితులు భూములు అన్యాక్రాంతం అయితే తిరిగి ధళితులకు అప్పగించే సారని తెలిపారు,ఇటువంటి సంఘ టనలు అనేక మైనవి ఉన్నాయని తెలిపారు,రెవెన్యూ అధికారులు ఉదాసీనత వలన గిరిజనులకు అవగాహన లేక అవసారాని ఆకలికి అమ్మేస్తే వారి అవరాసాన్ని అసారగా తీసుకోని వందలాది ఎకారాలు భూములు కోనుగోలు చేసేస్తున్నారని తెలిపారు,ఇది ఓక్క వాలాబు పంచాయితె కాదని గర్సింగి తామారబ్బ చింతలపూడి పంచాయతీ లోను చీడికాడ వి మాడుగుల రావికమతం రోలగుంట గోల్కొండ నాతవరం కోటవురట్లు మండలాల్లో నాన్ షేడ్యూల్డ్ గిరిజన ప్రాంతంలో మొత్తం ఇదే పరిస్థితి ఉందన్నారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గ్రామాల్లో గిరజనులకు అవగాహన కల్పించాలని ఇప్పటి వరకు అమ్మకాలు జరిగిన భూములన్ని రెవెన్యూ అదికారులు స్వచ్ఛందంగా జోక్యం చేసుకొని సర్వే జరిపి అసైన్డ్ చట్టం 1/77 ఎక్టు ప్రకారం తిరిగి పెదలకు గిరిజనులకు భూములు అప్ప గించాలని లేని ఎడల సిపిఎం పార్టీ జోక్యం చేసుకొని పేదలను ఐక్యం చేసి ఎర్ర జెండాలు పాతి స్వాదీనం చేసు కుంటుందని అసందర్భంగా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరిగిన దానికి రెవెన్యూ అధికారులే పూర్తి బాధ్యత వహించాలని వెంకన్న స్పష్టం చేశారు,





# ఆదివాసులకు విద్యుత్ తొలగింపు పై నిరసన

**రావికమతం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం టి అజ్జాపురం పంచాయతీ డోలవానిపాలెం గ్రామంలో కొండ దొర కులానికి చెందిన ఏడు గిరిజన కుటుంబాలను నివసిస్తున్నాయి.విద్యుత్ అధికారులు వచ్చి విద్యుత్ బిల్లులు కట్టలేదనీ గిరిజనులు ఇంటి కి విద్యుత్ కలెక్షన్లు కట్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం దళితులు గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్ అని చెబుతుండగా క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి అధిక బిల్లులు రావడంతో బిల్లులు చెల్లించలేకపోయామని. మాకు నాలుగు వాయిదాలలో గడువు ఇవ్వండని విద్యుత్ లైన్మెన్ ని చేతులు వేడుకున్న గిరిజనుల అభ్యర్థనను లెక్క చేయకుండా ఇంటి పై ఉన్న విద్యుత్తు కనేక్షన్లు కట్ చేశారనీ. కొండను అనుకున్నట్టువంటి గ్రామంలో రాత్రి అయితే చిన్నపిల్లలతో చీకట్లో జీవిస్తున్నామనీ.వాయిదాలు పద్ధతిలో విద్యుత్ బిల్లులు చెల్లిస్తాం కొద్దిగా గడువు ఇవ్వండనీ గిరిజనులు ప్రాధేయపడిన లైన్మెన్ కనీసం స్పందించలేదని, విద్యుత్ ఉన్నతాధికారులు మా ఉద్యోగాలు తీసేస్తారనీ కనెక్షన్ కట్ చేసి వెళ్లిపోయారన్నారు.ఇంటికి రెండు విద్యుత్ బల్బులు. ఒక ఫ్యాన్ మాత్రమే ఉపయోగిస్తామనీ. మాకు ఏ విధంగా అధిక విద్యుత్ బిల్లులు వచ్చాయ మాకు అర్థం కూడా కావడం లేదన్నారు. రాత్రి సమయంలో దోమల కాటికి అనేకమంది ఇబ్బంది పడుతున్నాము వైద్యానికి చాలా ఖర్చు పెడుతున్నాము. ఇప్పుడు ఈ కరెంట్ కట్ చేస్తే రాత్రి వేళలో ఏ విధంగా బతకాలనీ, చేతిలో డబ్బులు లేవు. కూలి పనులు చేసుకుని బిల్లులు చెల్లిస్తామని విద్యుత్ అధికారులు ప్రాధేయపడిన పట్టించుకోలేదనీ ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మా ఇండ్లకు కరెంటు కనెక్షన్ కల్పించాలని కోరుతున్నామన్నారు. లోకల ఈశ్వరరావు5.481 రూపాయలు. డో ల శీను 7,049, గేదే నాగరాజు28 వేలు, డోల ఈశ్వరరావు12 వేలు. డోల పాండురాజు5 వేలు. గొటూరి కు ల్లప్ప5 వేలు బిల్లలు రావడంతో బిల్లులు చెల్లించలేకపోతున్నాం అన్నా. ప్రభుత్వం గిరిజనులకు ఉచిత విద్యుత్ అంటుంటే అదనంగా బిల్లులు ఎలా వస్తున్నాయో అంత చిక్కడం లేదన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తమకు అంధకారం తొలగించే విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని గిరిజనులు కోరుతున్నారు. వీరికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షుడు సింగరపు వలసియా. పాడి బె న్నయ్య లు మాట్లాడుతూతక్షణమే విద్యుత్ కనెక్షన్ కల్పించాలని లేకుంటే నర్సీపట్నం డి ఈ కార్యాలయ వద్ద ఆందోళనిర్వహిస్తామని హెచ్చరించారు.




# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బాలికల విద్య పై శ్రద్ధ వహించినప్పుడు బాల్య వివాహాలు నివారించవచ్చునని కొవ్వూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే నాగలక్ష్మి అన్నారు.
రాష్ట్ర మరియు జిల్లా న్యాయది కార సేవ సంస్తల ఆదేశాల ఆదేశాలమే మేరకు మండల న్యా య సేవ సంస్థ కొవ్వూరు వారి అద్వర్యం లో కొవ్వూరు సంస్కృతి వేద కళాశాల నందు బాల్య వివాహాల పై న్యా య అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా కొవ్వూరు సెకండ క్లాస్ మేజిస్ట్రేట్ కే .నాగలక్ష్మి పాల్గొన్నారు .ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిషేధ చట్టం గురుంచి అందరు అవగాహన కల్గి ఉండాలని తల్లిదండ్రులు పెల్లి వయస్సు రాకుండా పిల్లల కు పెల్లి చేయడం వల్ల చాల ఆరోగ్య పరమైన సమస్యలు ఎదుర్కో వలసి వస్తుందని భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్న ట్లు తెలిస్తే వేంటనే పోలీస్ వారికి లేదా శిశు సంక్షేమ అదికారి కి గానీ మండల న్యా య సేవాధికార సంస్తకు గని తెలపాలన్నారు .బాలికలలైంగిక వేదింపులు నివారణ చట్టం గురుంచి వివరించారు .ఈ కార్యక్రమం లో సీనియర్ న్యా య వాదిటి .రమణ మూర్తి .సీనియర్ న్యా య వాది పి .భారతి న్యా య వాది రఘురాం సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.




# ఉద్యోగ సమస్యలపై టీ తాగుతూ మాట్లాడుకుందాం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

?కొవ్వూరు ట్రెజరీ కార్యాలయంలో ఉద్యోగుల సంఘం వినూత్న కార్యక్రమం నిర్వహించారు.?ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు సాధనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజిఈఏ వినూత్న కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం పేరు 'రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం'. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులంతా పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారు.?శనివారం సాయంత్రం కొవ్వూరు ట్రెజరీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీజిఈ ఏనాయకులు బి. రఘు, వి. రాణి, శ్రీనివాసరాజు, దుర్గారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఏపీజిఈఏ అధ్యక్షులు పి గిరి ప్రసాద్ వర్మ ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని తెలిపారు.? ఏపీజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ రూపొందించిన ఉద్యోగుల పెండింగ్ బకాయిలు సాధన ప్రతిపాదనలను ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు తాలూకాలోని ట్రెజరీ, ఆర్%డ%బి, మార్కెట్ కమిటీ ఉద్యోగులు హాజరై వీడియోను వీక్షించారు. ఈ కార్యక్రమం మూడు నెలల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఉద్యోగుల వద్దకు తీసుకెళ్ళడం జరుగుతుందని కొవ్వూరు తాలూకా ఏపీజిఈఏ నాయకులు తెలిపారు.?



# ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హామీలను నమ్మి ప్రజల కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని కొవ్వూరు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తు.. రాష్ట్రంలో అన్నింటా మాఫియా పాలన సాగుతుందని తలారి వెంకట్రావు ప్రశ్నించారు. కొవ్వూరు పట్టణ పరిధిలోని ఔరంగాబాద్లో శనివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ గ్రామ స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ , మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు , మండల నాయకులు కలిసి గ్రామంలో బాబు షూరిటీ.... మోసం గ్యారంటీ పై రచ్చబండ నిర్వహించి చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు 15 నెలల పాలన లో ఇప్పటి వరకు వారు ఇచ్చన హామీలు ప్రకారం సుమారు 81 వేల కోట్లు ప్రజలు మోసపోయారని అన్నారు. తల్లికి వదనం పథకం లో (20 లక్షల మంది తల్లులకు పథకం వేయకుండా మోసం చేసారన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తానని చెప్పి ఒకటి మాత్రమే ఇవ్వడం మోసం కాదా , 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్సన్ ఇస్తానని చెప్పి ఇవ్వక పోవడం మోసం కాదా , ఏడాదికి 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి లేకపోతే నిరుద్యోగ బృతి రూ.3 వేలు ప్తానన్నావు ఇవ్వలేదు ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. మహిళలకు రూ.1500 నెలకు ఇలా ఇచ్చిన హామీలు ఎప్పుడిస్తావ్ బాబు అన్ని ప్రశ్నించారు. మాట ఇస్తాడు కాని వాటిని అమలు చేయడు అని అన్నారు. వీటిని గ్రామాల్లో వివరించావివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంతమణి రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, పట్టణ కన్వీనర్ చిట్టూరి అన్నవరం, మహిళా అధ్యక్షురాలు లిల్లి పద్మ, అంకోలు పద్మలీల, నాయకులు పరిమిసోమరాజు, తోట రామకృష్ణ, పాకా మోహనరావు, మెరిపో వీర్రాజు, పుల్లూరి రాజు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుర్రపు డెక్కను తొలగిద్దాం రండి...!

**రైతులు, సామాజిక కార్యకర్తలు తరలిరావాలి**

**ఉ, చె, ప, స, వ్య, అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు**

**సీతానగరం నీలగిరి వార్త ప్రతినిధి**

పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలం, చిన్నయ్యవలస గ్రామం దగ్గర తోటపల్లి ప్రధాన కాలువలోని నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న గుర్రపు డెక్కను తొలగించేందుకు ముందుకు రావాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇటీవల జంఝావతి కాలువను పరిశీలించిన సందర్భంలో సీతానగరం మండలం చిన్నయ్యవలస గ్రామానికి చెందిన రైతులు తోటపల్లి ప్రధాన కాలువలోని నీటి ప్రవాహాన్ని గుర్రపు డెక్క అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఈ విషయాన్ని సంబంధిత పాలకులు అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. దీంతో గుర్రపు డెక్కు తొలగించే కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రైతులు, సామాజిక కార్యకర్తలు, ఇతర సంఘాల భాగస్వామ్యంతో 2025 సెప్టెంబర్ 1 సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రమదాన కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని నీటి వనరుల పరిరక్షణతో పాటు, రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని కలిగించటానికి దోహదపడాలని కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. వివరాలకు 8555913959 ను సంప్రదించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలను అందించాలన్నారు.



# విద్యార్థులు దోమతెరలను సక్రమంగా వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు మరియు కెజిబివి పాఠశాలల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులందరికీ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమతెరలను సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులతో కలిసి విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేశారు. కలెక్టర్ చొరవతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, కెజిబివి పాఠశాలల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులందరికీ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి రాబోయే రోజుల్లో మరింత మందికి సహాయం చేసేలా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రెండవ సంవత్సరం జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు మరియు కెజిబివి పాఠశాలల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులందరికీ 10,429 దోమ తెరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కార్పొరేట్ సామజిక బాధ్యత నిధులు ( సిఎస్ఆర్) క్రింద వివిధ పరిశ్రమలు అందజేసిన 10,429 దోమతెరలను జిల్లాలో 50 వెనుక బడిన తరగతి సంక్షేమ వసతి గృహాలకు 2400, 30 సాంఘిక సంక్షేమ వసతి గృహలకు 2122, 5 మహాత్మా జ్యోతి రావు పూలె బి సి సంక్షేమ వసతి గృహలకు 1075, 19 గిరిజన సంక్షేమ వసతి గృహలకు 1220, 8 సాంఘిక సంక్షేమ రెసిండెన్సియల్ పాఠశాలలకు 1712, 20 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు 1700, 4 ఆశ్రమ పాఠశాలలకు 200, చొప్పున పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వసతి గృహల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి దోమతెరలను వినియోగించుకొనేలా వసతి గృహ సంక్షేమ అధికారులు మరియు జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు అందజేసిన దోమతెరలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకొనేలా ప్రతి ఒక విద్యార్థి కి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. వసతి గృహల్లో పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, దీనికి సహరించిన పలు పరిశ్రమల అధిపతులకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి జి.రామారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, వార్డెన్లు , విద్యార్థులు పాల్గొన్నారు.



# పాత్రికేయులకు గణపతి వేడుకల్లో ఘన సన్మానం

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

వినాయక చవితి వేడుకల్లో భాగంగా అల్లూరి జిల్లా పాడేరు స్టేట్ బ్యాంక్ పరిటాల రవి వీధిలో పాత్రికేయుడు కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చెండా వెంకటరమణ (రమణ) ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి కొర్ర కృష్ణారావులను వినాయక చవితి ఆలయ కమిటీ సభ్యులు దుస్సాల్వా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రమణ, కృష్ణ లు వినాయక చవితి నిరువకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన కర్రా అంజన షణ్ముఖ ప్రియ

**మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 30**



జులై 2025 న ఇంటర్మీడియట్ అర్హతతో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ, పీజీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా జరిగినటువంటి ఎన్సీఈఆర్టీ వారు నిర్వహించే ఆర్ ఐ ఈ సి ఈ ఈకామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష ఫలితాలలో ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం, రామచంద్ర కోట గ్రామం కి చెందిన లికర్రా అంజన షణ్ముఖ ప్రియ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ ఫిజిక్స్, ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ మూడు విభాగాలలో కూడా స్టేట్ ఫస్ట్ ర్యాంకు మరియు ఇంటిగ్రేటెడ్ బీఈడీ ఫిజికల్ సైన్స్ స్టేట్ 2 వ ర్యాంక్, ఆల్ ఇండియా 24 వ ర్యాంకు, మరియు ఇంటిగ్రేటెడ్ బిఈడి జనరల్ విభాగాలలో స్టేట్ 2 వ ర్యాంక్, ఆల్ ఇండియా 25 ర్యాంకు కైవసం చేసుకున్నారు. తమ విద్యార్థి ఐదు విభాగాలలో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల వసంతా జూనియర్ కళాశాల యాజ మాన్యం, విద్యార్థి తల్లిదండ్రులు కర్రా వెంకట సుబ్బారెడ్డి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్, కర్రా మంగమ్మ పిజిటి తెలుగు టీచర్ మరియు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ఎటువంటి కోచింగ్ లేకుండానే స్థానికంగానే చదువుకుంటూ కళాశాల అధ్యాపకులు మరియు తమ తల్లిదండ్రుల మార్గ నిర్దేశాలతో ఒకేసారి ఐదు విభాగాలలో సీట్ సాధించగలిగలగడం గమనార్హం.

## అలరిస్తున్న ఆది గణపతి చోడవరం శోభ తెచ్చిన 63 అడుగుల వినాయకుడు నిర్వహణుడికి అభినందనలు వెల్లువా

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**





ఉత్తరాంధ్రలో స్వయంభు వినాయకుడు చోడవరానికి పేరు తీసుకువస్తే ఈ వినాయక చవితి సందర్భంగా చోడవరంలో ఏర్పాటుచేసిన 63 అడుగులు వినాయకుడు చోడవరానికే శోభను తీసుకువచ్చారు. ప్రముఖ వ్యాపారి కొప్పాక రాజేష్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా చోడవరంలో నిలిచింది. ఈ గణనాధునికై ఏర్పాటు చేసిన ఆలయం లాంటి సెట్టింగ్ చూపరు లను కట్టిపడేస్తోంది. ఈ వినాయకుడు ఏర్పాటుతో ఈ ప్రాంతంలో కొత్త శోభ సంతరించుకుంది. చోడవరంలో ఈ ఏడాది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆది గణపతిని చూసి పూజలు చేసేందుకు పల్లె పల్లె నుండి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. భక్తులకు కనువిందు చేసేందుకు సైతం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇతర ప్రాంతాల నుండి సైతం భక్తులు ప్రత్యేకంగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తుండడంతో ఈ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక పూజలు చేస్తున్నడమే కాకుండా రోజు జానపద గీతాలు భక్తి భావనతో ఆలపిస్తున్నారు. కోలాటం తప్పెటగుళ్ళు వంటి సాంస్కృతి కార్యక్రమాలను సైతం నిర్వాహకుడు ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతమంతా భక్తి భావన విరాజిల్లుతుంది. సుదూర ప్రాంతాలలో భారీ గణపతిని ఏర్పాటు చేయడం ఎవరో కొంతమంది వెళ్లి పూజలు చేయడం ఇప్పటివరకు కొనసాగేది. చోడవరం కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కుప్పక రాజేష్ ఈ ప్రాంతీయులకు అందుబాటులో ఏర్పాటు చేసిన 63 అడుగుల వినాయకుని దర్శించుకుని పూజలు చేసేందుకు పట్టణాలను ఉండే కాకుండా పల్లె ప్రాంతాల నుండి సైతం ప్రత్యేకంగా తల్లి రావడంతో వినాయకుడిని నెలకొల్పిన ప్రాంతమంతా జనసంద్రంతో నిండిపోతుంది. సాయంత్రం పూట విద్యుత్ వెలుగులతో కలకలలాడుతూ ఉండడమే కాకుండా పండగ వాతావరణాన్ని సృష్టించడంతో వినాయకుడిని దర్శించుకుని పూజలు చేసేందుకు పాఠశాలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు వీలుగా 63 అడుగుల వినాయకుడిని ఏర్పాటు చేసిన నిర్వాహకుడిని పలువురు అభినందనలతో ముంచేత్తుతున్నారు. ఇటువంటి వారివల్ల దైవభక్తి పెరుగుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా.నరసింహారావు జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్తా ప్రతినిధి ఆగస్టు 30 మార్కాపురం**

కాబోయే జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మరియు చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులు వెంకట నరసింహారావు పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మిరియాల వాసుప్రియ పెరిగిరి శీను వెంకటరమణ మార్కెట్ యార్డ్ శీను బెల్లంకొండ గోపి శివ సింగ్ కాశీ రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు




## మాగంటి గోపీనాధ్ ప్రజల మనిషి

### -ఆయన కుటుంబానికి అండగా ఉంటాం-సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్30నీలగిరి వార్త**

జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటు- ÷-నంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన



మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు-. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గృహ వినియోగదారులు ఐ ఎస్ ఐ మార్కు ఉన్న గ్యాస్ పైప్ ను ఉపయోగించాలి

**నీలగిరి వార్త మార్కాపురం ప్రతినిధి ఆగస్టు 30**



మార్కాపురం గృహ అవసరాల కోసం గ్యాస్ వినియోగించే వారందరికీ మనవి దయచేసి తయారీ మరియు ఎక్స్పైరీ డేట్ లేని, ఐ ఎస్ ఐ మార్క్ లేని గ్యాస్ పైపులను కొనుగోలు చేయవద్దు. ఐదు సంవత్సరాలకు పైపు మార్చమని రూల్స్ ఉన్నాయి. ఏమాత్రం వాసన వచ్చినా వెంటనే మీ గ్యాస్ డీలర్ కు ఫోన్ చేసి పరిష్కరించుకోండి. పైపుకండిషన్నుపరిశీలించుకుంటూ రాత్రిపూట.రెగ్యులేటర్ను ఆపిఉంచవలసిందిగా మనవి.పి ఎల్ పి యాదవ్ డిస్ట్రిబ్యూటర్ పి ఎల్ పి ఇండియన్ గ్యాస్ మార్కాపురం

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

### -ఎరవుల కొరతపై విమర్శలు-పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా

### -కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్30నీలగిరి వార్త**

శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వ హించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలు కొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసి ద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళే శ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబం ధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీస ు కుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యే లకు సంబంధించిన ప్రక్రియ కొనసాగు తోంది, ఏ నిర్ణయం తీసు కుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసన సభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బం దుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు




## ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం

### -విద్యార్థులతో కలిసి ఎన్నో ఉద్యమాలు

### -సురవరం కు నివాళి అర్పించిన నేతలు

**హైదరాబాద్,ఆగస్ట్30నీలగిరి వార్త**

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు- బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు- వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు- పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు- చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

## రైతులపై స్పందన లేని సిఎం రేవంత్ బిజెఎల్‌పినేత ఎలేటి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్30నీలగిరి వార్త**

సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీ-ల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయ పడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు- అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.